www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -317 ఆదివారం 22 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అక్రిడేషన్ కార్డుల వ్యాపారాన్ని కట్టడి చేయండి..

**కార్డుల సమయంలో వచ్చే ప్యారశ్యూట్ జర్నలిస్టులకు చెక్ పెట్టండి..**
**నిరంతరం ఫీల్డ్ లో ఉండే జర్నలిస్టులకు న్యాయం చేయాలి..**
**ఒక పత్రికలో పనిచేస్తూ మరో పత్రిక అక్రిడేషన్ కార్డు పొందేవారిని అనర్హులుగా ప్రకటించాలి..**
**అర్హులైన జర్నలిస్టులకు కార్డులు మంజూరు చేయాలి..**
**విద్యార్హత సర్టిఫికేట్ ల పరిశీలన పకడ్బందీగా ఉండాలి..**
**జిల్లాలో అక్రిడేషన్ కమిటీలు నిస్వార్థంగా వ్యవహరించాలి..**
**ఈసారైనా కఠినంగా అక్రిడేషన్ కార్డుల వ్యాపారాన్ని కట్టడి చేయాలి..**






**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
తెలంగాణ రాష్ట్రంలో అక్రిడేషన్ కార్డుల అమ్మకాలు జోరుగా నడుస్తున్నాయి. నిరంతరం ఫీల్డ్‌లో పోరాటం చేసే జర్నలిస్టులకు కాకుండా కార్యక్రమాలు, ఈవెంట్ల సమయంలో ఒక్కసారి వచ్చి పోయే ప్యారశూట్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేస్తున్నారు. వీరు నిజమైన ఫీల్డ్ జర్నలిస్టుల హక్కులను దెబ్బతీస్తున్నారు. అక్రిడేషన్ కార్డుల విషయంలో కఠిన నియమాలు అమలు చేసి, నిరంతరం ఫీల్డ్‌లో పోరాటం చేసే జర్నలిస్టులకు మాత్రమే ఈ కార్డులు అందేలా డీ పీ ఆర్ వో లు చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు కోరుతున్నాయి.

అక్రిడేషన్ కార్డుల వ్యాపారాన్ని కట్టడి చేయాలి
అక్రిడేషన్ కార్డుల వ్యాపారాన్ని ఈసారి కఠినంగా కట్టడం తప్పనిసరి. చాలా వరకు పత్రికా యజమానియాలకు అక్రిడేషన్ కార్డులు ఒక వ్యాపారంగా మారాయి.కొందరు డబ్బు చెల్లించి, పత్రికా పేరుతో కార్డులు పొందుతూ ఉన్నారు.ఇది జర్నలిజం వృత్తిని అవమానిస్తోంది. ప్రభుత్వం,ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిసిఐ) కలిసి కఠిన గైడ్‌లైన్స్ రూపొందించాలి. ఉదాహరణకు, కార్డు ఇచ్చే ముందు జర్నలిస్టు రిపోర్టింగ్ రికార్డు, ప్రచురణలు పరిశీలించాలి.ఈ వ్యాపారాన్ని కట్టితే,నిజమైన రిపోర్టర్లకు గౌరవం వస్తుంది పేర్కొంటున్నారు.

ప్రెస్ మీట్ సమయంలో ఒక్కసారి వచ్చి కవరేజ్ పేరుతో హంగు అర్భాటం చేసే 'ప్యారశూట్ రిపోర్టర్లకు కార్డులు ఇవ్వకూడదని కోరుతున్నారు. నిరంతరం గ్రామాలు,జిల్లాల్లో, ప్రధాన నగరాలలో పోరాడి, సమస్యలు బయటపెడుతూ, పనిచేసే ఫీల్డ్ జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.వీరు వర్షాలు,ఎండ,చలి తట్టుకుని రోడ్డు మీద ఉంటూ నిత్యం సమస్యలపై రిపోర్టులు చేసే వీరికి మాత్రమే కార్డులు జారీ చేస్తే జర్నలిజం వృత్తిని గుర్తించినట్లుగా భావిస్తామని
ఐ అండ్ పిఆర్ కమిషనర్ ని కోరుతున్నారు.

### ఒక పత్రికలో పని చేస్తూ మరో పత్రికలో కార్డు పొందేవారు అనర్హులు..

ఒక పత్రికలో ఉద్యోగం చేస్తూ, మరో పత్రిక అక్రిడేషన్ కార్డు పొందేవారిని తప్పనిసరిగా అనర్హులుగా ప్రకటించాలి.ఇది డబుల్ డిప్పింగ్. ప్రతి జర్నలిస్టు తన ప్రస్తుత ఉద్యోగ పత్రికకు మాత్రమే కార్డు అర్హత పొందాలి.ఎం పానెల్ అడ్డుపెట్టుకొని అర్హత గల రిపోర్టర్లకు అక్రిడేషన్ కార్డు దూరం చేయకూడదని కోరుతున్నారు. పీసీఐ గైడ్‌లైన్స్ ప్రకారం ఇది ఇప్పటికే నిషేధం, కానీ అమలు లోపం.ఈ నియమాన్ని కఠినంగా అమలు చేస్తే,వ్యాపార కార్డులు తగ్గుతాయి.

### అర్హులైన జర్నలిస్టులకు కార్డులు ఇవ్వండి

జీవో ప్రకారం విద్యార్హతలు ఉండి,రెండు సంవత్సరాల జర్నలిజం విద్య (ఎంసీఏ) చేసిన వారికి,జీవో ప్రకారం విద్యార్హత, అనుభవం, రిపోర్టింగ్ రికార్డు ఆధారంగా అర్హులైనవారికి కార్డులు త్వరగా మంజూరు చేయాలి.ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా అప్లికేషన్లు స్వీకరించి,30 రోజుల్లో కార్డు అందించాలని తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి వ్యవస్థ లేకపోవడం వల్ల జర్నలిస్టులు అనేక ఇబ్బంది పడుతున్నారు.

### విద్యార్హత సర్టిఫికెట్ల పరిశీలన

జర్నలిజం(ఎంసీఏ) డిగ్రీ లేదా సంబంధిత కోర్సుల సర్టిఫికెట్లు విద్యార్హతలు కావాలి.ఫేక్ సర్టిఫికెట్లతో కార్డులు పొందేవారు ఎక్కువ. యూనివర్సిటీలతో లింక్ చేసి వెరిఫికేషన్ చేయాలి. సీనియార్టీ పేరుతో పత్రికా యజమాన్యాలు నకిలీ ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్లు దారిన పోయే దానయ్యక కూడా ఇస్తున్నారు. ఇది పక్కా విధానంతో జరిగితే, నాణ్యమైన జర్నలిస్టులు మాత్రమే ముందుండి సమాజ శ్రేయసుకు పాటుపడతారని అధికారులు ఆలోచించాలి.

**జిల్లా అక్రిడేషన్ కమిటీలు నిస్వార్థంగా వ్యవహరించాలి.**
గతంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు అనర్హులకు అక్రిడేషన్ కార్డులు అందించడంలో వాళ్లదే కీలక పాత్ర. వాళ్ల యూనియన్ సభ్యులకి అక్కడేషన్ కార్డులు ఇప్పించుకొని ఇతర యూనియన్ నాయకులను స్వార్థంతో కార్డులు రాకుండా చేశారు. వాళ్ల కుళ్ళు కుతంత్రాలు చూపారు.ఇలా నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు రాకుండా అడ్డుకుంది కమిటీ సభ్యులు అంత దౌర్భాగ్యంగా వ్యవహరించారు వీళ్ళతో డిపిఆర్ఓలు చేతులు కలిపి అనాహులకు అక్రిడేషన్ కార్డులు అందించారు, ఎందుకు నిదర్శనమే నిజామాబాద్ జిల్లా డిపిఆర్ఓ వ్యవహారం. ఇప్పటికైన
జిల్లా స్థాయిలో అక్రిడేషన్ కమిటీలు రాజకీయ, వ్యక్తిగత ప్రభావాలకు లొంగకూడదు. నిస్వార్థంగా, పారదర్శకంగా పనిచేయాలి. కమిటీలో సీనియర్ జర్నలిస్టులు,ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఉండాలి.రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తే మంచిది.ఈ సంస్కారాలు అమలు అయితే, తెలుగు జర్నలిజం మరింత బలపడుతుంది. ప్రభుత్వం, మీడియా సంస్థలు కలిసి చర్యలు తీసుకోవాలి.నిజ జర్నలిస్టుల గొంతుకు బలం చేకూరాలి.ఒక్క అనర్హుడికి అక్రిడేషన్ కార్డు జారీచేసిన ఆ కమిటీ సభ్యులతో పాటు డిపిఆర్ఓల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కోర్టును ఆశ్రయించి ఆ డిపిఆర్ఓ లపై కమిటీ సభ్యులపై కేసులు నమోదు చేస్తామని జర్నలిస్టు సంఘాలు హెచ్చరిస్తున్నాయి. మరి నిజమైన జర్నలిస్టుకు న్యాయం జరగాలంటే కచ్చితంగా అధికారులు బాధ్యతతో పని చేయాల్సిందే.

# నెలాఖరు వరకు
## తెలంగాణలో పత్తి కొనుగోళ్లు
### ప్రభుత్వం విజ్ఞప్తితో సిసిఐ నిర్ణయం

హైదరాబాద్,**ఫిబ్రవరి 21 ప్రజావినికిడి,**
తెలంగాణలో ఈ నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లు చేయనున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తితో సీసీఐ నిర్ణయం తీసుకుంది. జాయింట్ సెక్రెటరీ, కేంద్ర జౌళిశాఖకి రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి లేఖ రాశారు. పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలని ఇప్పటికే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని మంత్రి తుమ్మల కోరారు. కేంద్ర ప్రభుత్వం, సీసీఐ నిర్ణయంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. అయితే పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చొరవతో కూడా పత్తి రైతులకు ఊరట లభించింది. సీసీఐ సంస్థ పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు ప్రకటించడంతో రైతులు ఆందోళన చెందారు. ఈ క్రమంలో సమస్యను ఎంపీ వంశీ దృష్టికి తీసుకెళ్లారు రైతులు. వెంటనే స్పందించిన ఎంపీ వంశీ.. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా( సీసీఐ)తో మాట్లాడి ప్రొక్యూర్మెంట్ గడువును పొడిగించాలని కోరారు. రైతులకు సంబంధించిన పత్తి పంట ఇంకా పూర్తి దశలోకి చేరుకోలేదని.. ఇంకా పత్తి తీసే దశ ఉందని సీసీఐ దృష్టికి తీసుకెళ్లారు. పత్తి కొనుగోళ్ల ప్రక్రియను మరికొన్ని రోజులు కొనసాగించాలని ఆయన కోరారు. ఎంపీ వంశీ లేఖకు స్పందించిన సీసీఐ సంస్థ మరో 7 రోజులు పత్తి కొనుగోళ్లు చేసుకోడానికి వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అవకాశాన్ని నియోజకవర్గ రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ ఎంపీ వంశీ కోరారు. ఎంపీ వంశీ కృష్ణ చేసిన కృషికి హర్షం వ్యక్తం చేశారు స్థానిక రైతులు.

# విద్యార్థులకు పోలీస్ శాఖ ఇంటర్న్‌షిప్

హైదరాబాద్,**ఫిబ్రవరి 21 ప్రజావినికిడి,**
హైదరాబాద్ సిటీ పోలీసులు వినూత్న నిర్ణయం తీసుకున్నారు. డేటా అనాలసిస్, రీసెర్చ్ ప్రాజెక్టులు, ఆధునిక పోలీసింగ్‌లో విద్యార్థులను భాగస్వాములను చేయాలన్న లక్ష్యంతో.. 25 ఏళ్లలోపు డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం నిర్వహించనున్నారు. ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన వారికి అధికారిక ధ్రువపత్రాలు ఇవ్వనున్నారు. ఎస్ఎంఐటీ సెల్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించ బోతున్నట్లు చెప్పారు. ఆసక్తిగల విద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని సూచించారు.

# పరిశుభ్రతకు పెద్దపీట

**పాతవస్తువులు ఇస్తే నిత్యాసవర వస్తువులు ఇస్తున్నాం**
**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కూడా బాధ్యతే**
**స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రతో చెత్త ఏరివేత చేపట్టాం**
**వినుకొండ సభలో సిఎం చంద్రబాబు వెల్లడి**




**పల్నాడు,ఫిబ్రవరి 21 ప్రజావినికిడి,**
గ్రామీణ ప్రాంతాల్లో మార్చి 31 నాటికి చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిదని సీఎం చంద్రబాబు అన్నారు. మండలానికి ఒక స్వచ్ఛరథం ఏర్పాటు చేస్తున్నామని, వారానికి ఒకసారి గ్రామానికి స్వచ్ఛరథం వస్తుందని చెప్పారు. పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించిన ' స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను అందజేశారు. ప్రజావేదిక వద్ద స్టాళ్లను పరిశీలించారు. స్వచ్ఛ రథం వచ్చినప్పుడు పాత వస్తువులు ఇస్తే బదులుగా నిత్యావసరాలు ఇస్తారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు మీకు ఆదాయం వస్తుందని చంద్రబాబు అన్నారు. సరిసరాల పరిశుభ్రతతోనే మన ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. పరిశుభ్రత కోసం మనమంతా కంకణబద్ధులం కావాలన్నారు.
'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని 2025 జనవరిలో ప్రారంభించాను. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు సాగుతున్నాయి. పచ్చదనం- పరిశుభ్రత, నీరు-మీరుతో ప్రజల వద్దకు వస్తున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటాం. నేను సీఎంగా వచ్చేనాటికి 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. దానిని క్రమంగా తొలగిస్తున్నాం. వర్షాలు పడినప్పుడు భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడింది. కలుషిత నీళ్లు తాగితే డయేరియా వంటి అనేక సమస్యలు వస్తాయి. ప్రజలకు స్వచ్ఛమైన నీరు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టాం అని వివరించారు.
ప్రతి నెల మూడో శనివారం ఎక్కడ ఉన్నా కార్యక్రమానికి హాజరువుతున్నా. మున్సిపాలిటీల్లో ఇంటింటికి వెళ్లి చెత్తను వంద శాతం సేకరిస్తున్నారు. మార్చి 31 నాటికి గ్రామీణ ప్రాంతాల్లోనూ చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిది. రాబోయే రోజుల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొస్తుంది. ఇప్పటికే 'సూపర్ సిక్స్' హిట్ అయ్యింది. 'పేదల సేవలో' కార్యక్రమం కింద మొదటి తేదీనే ఇంటింటికి వస్తున్నాం. ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద డబ్బులు ఇస్తున్నాం. ప్రతి ఎకరాకు నీళ్లిస్తున్నాం అన్నారు.

# ఏపీ లిక్కర్ స్కాం: ఏ2 నిందితుడు వాసుదేవరెడ్డికి రిమాండ్

**కుంభకోణంలో వాసుదేవరెడ్డిదే కీలకపాత్ర అని తేల్చిన సిట్**
**ఆన్‌లైన్ వ్యవస్థను మ్యాన్యువల్‌గా మార్చి స్కాంకు పాల్పడినట్లు నిర్ధారణ**
**అధికారులను, సిబ్బందిని సిండికేట్‌గా నడిపించారని ఆరోపణ**
**విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధింపు**



అమరావతి,**ఫిబ్రవరి 21 ప్రజావినికిడి,**
ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో రెండో నిందితుడిగా (ఏ2) ఉన్న వాసుదేవరెడ్డిని అధికారులు ఈరోజు అరెస్ట్ చేశారు. అనంతరం విజయవాడలోని ఏసీబీ కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం అతనికి ఫిబ్రవరి 27 వరకు రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు వాసుదేవరెడ్డిని గుంటూరు జిల్లా జైలుకు తరలించారు.
ఈ సందర్భంగా సిట్ అధికారులు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో పలు కీలక విషయాలను వెల్లడించారు. ఈ మద్యం కుంభకోణంలో వాసుదేవరెడ్డి పాత్రే అత్యంత కీలకమని సిట్ నిర్ధారించింది. లభించిన సాంకేతిక ఆధారాలు, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు, విచారించిన సాక్షుల వాంగ్మూలాలన్నీ వాసుదేవరెడ్డి ప్రమేయాన్ని స్పష్టం చేస్తున్నాయని రిపోర్టులో పేర్కొంది.
మద్యం అమ్మకాలు, కొనుగోళ్లు, ఆర్డర్లు, సరఫరా వరకు మొత్తం వ్యవహారాన్ని వాసుదేవరెడ్డి తన కనుసన్నల్లోనే నడిపారని సిట్ తెలిపింది. ఇప్పటిదాకా కార్యకలాపాలు ఆన్‌లైన్‌లో ఉండగా, ఎలాంటి అనుమతులు లేకుండా వాటిని మ్యాన్యువల్‌గా మార్చడంలో ఆయన కీలకపాత్ర పోషించినట్లు తేలింది. ఈ కుంభకోణంలో ఒక సిండికేట్‌గా ఏర్పడి అధికారులు, సిబ్బందిని నడిపించారని, ఈ కేసులో ఏ1గా ఉన్న రాజశేఖర్ రెడ్డి, అతని అనుచరుల ద్వారా సెటిల్‌మెంట్‌లు చేశారని సిట్ తన రిపోర్టులో వివరించింది.

# ప్రతి కుక్కకూ ఓ రోజు వస్తుంది

**ఎన్ని కేసులు పెట్టినా, చావనైనా చస్తాను**
**ఎట్టిపరిస్థితుల్లో నేను తగ్గనే తగ్గను -వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు**

అమరావతి,**ఫిబ్రవరి 21 ప్రజావినికిడి,**
వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ప్రతి కుక్కకూ ఒక రోజొస్తుంది. ఈ రాంబాబు అనే కుక్కకు కూడా ఓ రోజు వస్తుంది. అప్పుడు తగ్గనే తగ్గను' అని ఆయన ప్రభుత్వాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న ఆయన, బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. అనంతరం నిన్న గుంటూరులోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మీడియా సమావేశానికి ముందు, ఆయన తాడేపల్లిలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిశారు. తనపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, అక్రమ కేసులు బనాయించారని జగన్‌కు వివరించారు. దీనిపై స్పందించిన జగన్, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని, న్యాయపోరాటం చేద్దామని భరోసా ఇచ్చారు. మీడియాతో మాట్లాడుతూ, తాను ఆవేశంలో అన్న మాటలపై రియలైజ్ అయ్యానని తెలిపారు. జైలు జీవితాన్ని ఎంజాయ్ చేశానంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. తన పోరాటం మాత్రం ఆగదని స్పష్టం చేశారు. 'ఎన్ని కేసులు పెట్టుకున్నా తగ్గను. చావనైనా చస్తాను గానీ, తగ్గే ప్రసక్తే లేదు' అని పేర్కొన్నారు.


# కార్లతో ర్యాలీతో నోటీసుల ఉల్లంఘన..

**అంబటి రాంబాబు, జక్కంపూడి రాజాలపై కేసు నమోదు**

అమరావతి,**ఫిబ్రవరి 21 ప్రజావినికిడి,**మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుపై మరో కేసు నమోదయింది. ఆయనతో పాటు రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, పలువురు వైసీపీ నేతలపై కూడా రాజమండ్రి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు ఇచ్చిన నోటీసులను ధిక్కరించి భారీ ర్యాలీ నిర్వహించడంతో వివిధ సెక్షన్ల కింద కేసు ఫైల్ చేశారు. ఈ కేసును రాజమండ్రి ప్రకాశ్ నగర్ సీఐ బాజీలాల్ విచారణ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... 18 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న అంబటి రాంబాబు రెండు రోజుల క్రితం బెయిల్ పై విడుదలైన సంగతి తెలిసిందే. ఈనెల 19న రాజమండ్రి నుంచి గుంటూరుకు బయలుదేరిన అంబటి రాంబాబుకు పోలీసులు సెక్షన్ 30 కింద నోటీసులు అందించారు. కార్లతో భారీ ఊరేగింపు నిర్వహించవద్దని, రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జిపై అధిక వాహనాలతో వెళ్లకూడదని నోటీసులో పేర్కొన్నారు. అయినప్పటికీ అంబటి, జక్కంపూడి రాజా తమ అనుచరులతో కలిసి కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో వారిపై కేసులు నమోదయ్యాయి.
................

# తిరుమలలో పోటెత్తిన భక్తులు..

**సర్వదర్శనానికి 20 గంటల సమయం**



తిరుమల, **ఫిబ్రవరి 21 ప్రజావినికిడి,:**
తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. కొండపై భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో సర్వదర్శనానికి ఏకంగా 18 నుంచి 20 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయి, క్యూలైన్లు బయట శిలాతోరణం వరకు విస్తరించాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శనివారం ఉదయం వెల్లడించిన వివరాల ప్రకారం, శుక్రవారం ఒక్కరోజే 68,156 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 28,295 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.46 కోట్లుగా నమోదైంది. గురువారంతో పోలిస్తే దర్శన సమయం 10-12 గంటల నుంచి ఒక్కసారిగా 20 గంటలకు చేరడం రద్దీ తీవ్రతకు అద్దం పడుతోంది. మరోవైపు, రానున్న వేసవి సెలవుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ అధికారులు ముందస్తు ఏర్పాట్లపై దృష్టి సారించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, దర్శన సమయాన్ని తగ్గించే లక్ష్యంతో టీటీడీ అదనపు ఈవో ఆధ్వర్యంలో నిన్న ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. డేటా ఆధారిత వ్యూహంతో రద్దీని సమర్థవంతంగా నియంత్రించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి 8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -317 ఆదివారం 22 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




- కారిడార్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ

## అందుబాటులోకి ఢిల్లీ-మీరట్ నమో భారత్ కారిడార్

# రాజ్యాంగం రద్దుకు కుట్ర

అడ్డుకోవాల్సిన బాధ్యత మనదే

మనది వందేండ్ల చరిత్ర

'కాంగ్రెస్ ముక్త్ భారత్' స్లోగన్‌ను తిప్పికొట్టాలి

బీజేపీ వారసులే గాంధీని చంపారు

కష్టపడితే పదవులు వస్తాయ్.. పైరవీల చుట్టూ తిరిగితే గౌరవం పోతది

ఏపీ, తెలంగాణ డీసీసీ అధ్యక్షుల శిక్షణా శిబిరంలో సీఎం రేవంత్‌రెడ్డి

వికారాబాద్ అనంతగిరిలో పది రోజుల పాటు శిక్షణ


**రంగారెడ్డి ప్రజావినికిడి,**
దేశంలో రాజ్యాంగాన్ని సమూలంగా రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని, వందేండ్ల చరిత్రగల పార్టీగా దీన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత తమపైనే ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులకు పిలుపునిచ్చారు.




ఆలయాలే లక్ష్యంగా దాడికి స్కెచ్

నిఘా వర్గాల హెచ్చరికలు జారీ

ఇతర నగరాల్లోనూ పేలుళ్లకు కుట్ర



## ఢిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 ప్రజావినికిడి,** దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తయిబా(ఎామ) కుట్ర పన్నింది. ఈ మేరకు నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో ఢిల్లీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. ఢిల్లీలోని ఎర్రకోట, చాందినీ చౌక్ ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలే లక్ష్యంగా ఎల్ఈటీ దాడులకు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. చాందినీ మిగతా2లో...

దేశం నుంచి చొరబాటుదార్లను

## తరిమేస్తాం

ఓటరు జాబితాతో పాటు, దేశంలోనూ స్థానం లేకుండా చేస్తాం

కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా హెచ్చరిక



**గౌహతి,21 ప్రజావినికిడి,** నక్సలిజం నుంచి దేశం విముక్తి పొందుతున్నట్లే.. చొరబాటుదారులను ఏరివేయడం కూడా సాధ్యమేనని కేంద్ర మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. అక్రమ వలసదారులను కేవలం ఓటర్ల జాబితా నుంచే కాకుండా.. దేశం నుంచే తొలగిస్తామన్నారు. రాబోయే ఐదేళ్లలో ఈ పనిని పూర్తి చేస్తామని మిగతా2లో...

రాష్ట్రప్రభుత్వ విన్నపాన్ని

## మన్నించిన సిసిఐ

● కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిలు వెంటనే స్పందించారు ● పత్తి కొనుగోళ్లు ఈ నెలాఖరు వరకు కొనసాగుతాయి ● పత్తి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి ● వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావువెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి 21 ప్రజావినికిడి,:**రాష్ట్రంలో ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనసాగనున్న పత్తి కొనుగోళ్లు కొనసాగుతాయని, ఈ అవకాశాన్ని పత్తిరైతులు వినియోగించుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. తమ అభ్యర్థన మేరకు పత్తి కొనుగోళ్లను ఫిబ్రవరి నెలాఖరు వరకు సీసీఐ పొడిగించిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలని ఇప్పటికే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను కోరినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. పొడిగించిన గడువును మిగతా2లో...



మహిళల ఆర్థిక సాధికారతే

## తెలంగాణ ప్రగతి

- జాతీయ ఆర్థిక సాక్షరత సదస్సులో మంత్రి సీతక్క



**హైదరాబాద్,ఫిబ్రవరి 21 ప్రజావినికిడి,** మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రగతి అని మంత్రి సీతక్క అన్నారు. వారిని ఆర్థికంగా స్థితిమంతులుగా చేయడానికి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని విజయ వంతంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. జాతీయ ఆర్థిక సాక్షరత సదస్సులో మహిళా సాధికారతలో తెలంగాణ సాధించిన ఆర్థిక ప్రగతిని ఆవిష్కరిం చారు. 46.68 లక్షల మంది మహిళలు 4.37 లక్షల స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదుగుతున్నారని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సా ధికారతకు పెద్దపీట వేస్తోందని చెప్పారు. గడిచిన రెండేండ్లలో మహిళా సంఘాలకు రూ.35.435 కోట్ల బ్యాంకింగ్ రుణాల మంజూరు

మిగతా2లో...

అన్ని దేశాలపై 10 శాతం

## సుంకాలు

- సుంకాలు వెంటనే అమల్లోకి..
- సుప్రీం తీర్పు తర్వాత ట్రంప్ ప్రకటన
- సుప్రీం తీర్పుపై ట్రంప్ తీవ్ర నిరాశ
- వాణిజ్య దిగ్బంధం విధిస్తానని హెచ్చరిక



**న్యూఢిల్లీ,ప్రజావినికిడి,** ప్రపంచ దేశాలపై అమెరికా విధించిన సుంకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వచ్చేలా ఒక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అయితే ఈ సుంకాలు ఫిబ్రవరి 24 నుంచి అమల్లోకి వస్తాయని వైట్‌హౌస్ వెల్లడించింది. ఇవి 150 రోజుల పాటు అమల్లో ఉంటాయని తెలిపింది.అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధించేందుకు ఓవల్ ఆఫీస్ నుంచి సంతకం చేయడం

మిగతా2లో...

ఆరు రాష్ట్రాల్లో పూర్తయిన

## సర్ ప్రక్రియ

గుజరాత్‌లో 68 లక్షల 12 వేల 711 ఓట్ల తొలగింపు

వవరాలు వెల్లడించిన కేంద్ర ఎన్నికల సంఘం




అమెరికాతో ఒప్పందం

## రైతాంగానికి నష్టం

● దేశ రైతులతో పాటు తెలంగాణకూ ముప్పే ● మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 21 ప్రజావినికిడి,:** కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఇటీవల చేసుకున్న ఒప్పందాల వల్ల తెలంగాణ రైతులతో పాటూ దేశంలోని రైతులు తీవ్ర నష్టానికి గురయ్యే ప్రమాదం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అమెరికాలో సాగవుతున్న జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి వంటి పంటలను భారతదేశంలోకి ఎలాంటి టాక్స్ లేకుండా అనుమతించడం వల్ల మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న రైతులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు ప్రమాదంలో పడతారని తెలిపారు. మన దేశంలో కూడా అన్నదాతలు మొక్కజొన్న, జొన్న, సోయాబీన్, పత్తి పంటలని ఎక్కువగా పండిస్తూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. అమెరికా దేశం నుంచి ఈ పంటలను దిగుమతి మిగతా2లో...

గ్రామీణ ప్రాంతాల్లో గడచిన 12 ఏండ్లల్లో

## ఒక్క ఇల్లు కూడా లేదు

కనీసం ఈ ఏడాదిలోనైనా 3 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

పేదల సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పం

కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు మంత్రి పొంగులేటి విజ్ఞప్తి



**హైదరాబాద్,ఫిబ్రవరి 21 (ప్రజావినికిడి,** తెలంగాణ ప్రాంత ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా 2014-23 వరకు దాదాపు పది సంవత్సరాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పేదల ఇండ్ల నిర్మాణం జరగలేదు. దీంతో ఇండ్ల నిర్మాణానికి ప్రజల నుంచి భారీ ఎత్తున డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పేదల సంక్షేమాన్ని

మిగతా2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# రాజ్యాంగం రద్దుకు కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కాంగ్రెస్‌దని, కానీ ఇప్పుడున్న పాలకులు 'కాంగ్రెస్ ముక్త్ భారత్' స్లోగన్‌ను తీసుకొచ్చి దేశానికి ఆత్మలాంటి కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలని చూస్తున్నారని అన్నారు. దీన్ని పార్టీ నేతలు తిప్పికొట్టాలని తెలిపారు. శనివారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'సంఘటన సృజన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల పది రోజుల శిక్షణా శిబిరం ప్రారంభమైంది.

ఆర్గనైజింగ్ సెక్రెటరీ వంశీ చందర్‌రెడ్డి, చైర్మెన్, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో నాయకత్వ నైపుణ్యాలు, ప్రజా సమస్యల పరిష్కార విధానాలు, ఎన్నికల వ్యూహాలు, మీడియా నిర్వహణ తదితర అంశాలపై సమగ్ర శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశం కోసం మూడు తరాల గాంధీ కుటుంబం ప్రాణ త్యాగం చేసిందన్నారు. బ్రిటీష్ వాళ్లు కూడా గాంధీని కొట్టలేదని, కానీ దేశ భక్తులమని చెప్పుకునే బీజేపీ వారసులు గాంధీని చంపారని అన్నారు. దేశానికి కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని తీసుకొచ్చి.. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం ఇచ్చిందని తెలిపారు. దళిత, మైనార్టీ, అణగారిన వర్గాల



తరపున మాట్లాడుతోందనేడ కాంగ్రెస్‌ను లేకుండా చేయాలని కొన్ని పార్టీలు భావిస్తున్నాయని అన్నారు. శిక్షణను శిక్షగా భావిస్తే శూన్యమని, అవగాహన పెంచుకుంటే.. మేలు జరుగుతుందని సూచించారు.

పార్టీ, ప్రజల కోసం రాహుల్ గాంధీ.. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేపట్టారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి అందరూ కష్టపడాలని చెప్పారు. డీసీసీ పదవి అధికారం కాదని బాధ్యత అని తెలిపారు. తాను టీపీసీసీ అధ్యక్షునిగా ఉన్నప్పుడు పార్టీ పరిస్థితిని, తాను అనుసరించిన వ్యూహాలను వివరించారు. పార్టీలో అందరినీ కలుపుని కష్టపడితేనే పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. అలా కష్టపడిన వారికే ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మెన్ల పదవులు ఇచ్చామని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ బలంగా ఉందని, ఆంధ్రప్రదేశ్‌లోనే పరిస్థితులు కొంత భిన్నంగా ఉన్నాయని అన్నారు. అయినా వైఎస్ షర్మిల ఏపీ పీసీసీ బాధ్యతలు చేపట్టి.. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరికీ రాజకీయాల్లో ఓ లక్ష్యం ఉంటుందని, దానికి డీసీసీ పదవి తొలిమెట్టు అని అన్నారు. పైరవీల చుట్టూ తిరగొద్దని, అలా చేస్తే గౌరవం ఉండదని తెలిపారు.

'సంఘటన సృజన్' కార్యక్రమం కాంగ్రెస్ పార్టీకి నూతన దిశానిర్దేశం చేస్తున్నదని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్‌గౌడ్ తెలిపారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాల కాంగ్రెస్ నేతలు పరస్పర అనుభవాలను పంచుకుంటూ బలమైన సంస్థాగత నిర్మాణం దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇన్‌చార్జి కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రెండు రాష్ట్రాల డీసీసీలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రప్రభుత్వ విన్నపాన్ని మన్నించిన సిసిఐ

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించుకొని పత్తిని అమ్ముకోవాలని పత్తి రైతులను మంత్రి తుమ్మల కోరారు.రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు, రాష్ట్రంలోని పత్తి రైతులకు ఇబ్బంది కలగకుండా, ఫిబ్రవరి నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లను కొనసాగించాలని సీసీఐ అంగీకరించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. రైతుల ప్రయోజనాలను ప్రాధాన్యంగా తీసుకొని కొనుగోళ్ల గడువును పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం మరియు సీసీఐ దృష్టికి తీసుకెళ్లగా, వారు సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఈ సీజన్‌లో పత్తి సాగు ఆలస్యంగా ప్రారంభమవడంతో దిగుబడులు కూడా ఆలస్యంగా మార్కెట్‌కు వస్తున్నాయి. ఈ వాస్తవ పరిస్థితిని కేంద్రానికి వివరిస్తూ కొనుగోళ్ల గడువును పొడిగించాలని మంత్రి గారు కోరారు. అలాగే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తో రాష్ట్ర పరిస్థితిని వివరించి, రైతులకు నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం 45.32 లక్షల ఎకరాలలో పత్తిని సాగు చేయగా, 28.29 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అవుతుందని అంచనా వేయడం జరిగింది. ఇప్పటివరకు 8,80,053 మంది రైతుల నుంచి రూ.12,823 కోట్ల విలువైన 16.15 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని సీసీఐ కొనుగోలు చేసింది. అదేవిధంగా ఇప్పటివరకు మార్కెట్ ద్వారా 2.24 లక్షల మెట్రిక్ టన్నుల నాణ్యత ప్రమాణాలు లేని పత్తిని కోనుగోలు చేయడం జరిగింది. అయినప్పటికీ రాష్ట్రంలో ఇంకా 9.99 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి రైతుల వద్ద ఉందని మార్కెటింగ్ అధికారులు అంచనా వేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం కొత్తగా తీసుకొచ్చిన కపాస్ కిసాన్ పై మొదట రైతులు మరియు జిన్నర్ల నుండి వ్యతిరేకత వచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన యాప్ కి రాష్ట్ర ప్రభుత్వం సపోర్టు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దీంతో ఈ యాప్ ద్వారా రైతులు క్యూలలో నిలబడే అవకాశం లేకుండా, సమయపాలన పాటిస్తూ, రైతులకు దగ్గరలోని పత్తి కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకునే అవకాశం కలగడంతో పాటు, పత్తి కొనుగోళ్లను రెగ్యులేట్ చేస్తూ, పారదర్శకంగా కొనుగోళ్లను చేపట్టే వెసులుబాటు కలిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో రైతులకు సమయానికి ఎరువుల పంపిణీకి తమ సర్కారు మొబైల్ యూరియా బుకింగ్ యాప్ ని తీసుకొచ్చిందన్నారు. తద్వారా యూరియా బ్లాక్ మార్కెటింగ్ అరికట్టడంతో పాటు అధిక నిల్వలను నియంత్రిస్తూ పారదర్శక పంపిణీ వ్యవస్థ అమల్లోకి వచ్చిందన్నారు. పంట పూర్తిగా మార్కెట్‌కు రాకముందే సీసీఐ వారు పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తారనే సమాచారంతో రైతుల్లో ఆందోళన నెలకొందని, నాణ్యమైన పత్తిని ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందనే భయం రైతుల్లో ఉన్న నేపథ్యంలో, మరో 30 రోజులు కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలని మంత్రి తుమ్మల సీసీఐను ప్రత్యేకంగా కోరారు.

## అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవడం వల్ల తెలంగాణలో ఉన్న రైతులంతా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో రైతులకు సంబంధించిన ఓ కార్యక్రమానికి హరీశ్‌రావు ఇవాళ (శనివారం) హాజరయ్యారు. వివిధ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయం చేస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న యాంత్రిక పరికరాలను ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ సర్కార్ రైతు భరోసా రావడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు.

## మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రగతి

(మొదటి పేజీ తరువాయి)

చేశామన్నారు.ఇందిరా మహిళా శక్తితో 2.05 లక్షల సూక్ష్మ వ్యాపారాలను మహిళా సంఘాలు స్థాపించాయని చెప్పారు. సమ్మక్క, సారలమ్మ జాతరలో ప్రభుత్వ ప్రోత్సాహంతో మహిళా సంఘాలకు రూ.3.5 కోట్లు లాభాలు వచ్చాయన్నారు. వారికి స్థిరమైన ఆదాయం కల్పించేందుకు ఆర్టీసీ అ÷-దదె బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ ఎలాంట్లు మహిళా సంఘాలతో ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. జీడీపీలో మన దేశ మహిళల భాగస్వా మ్యం 18 శాతమే నమోదైందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే అభివృద్ధి చెందిన దేశాల్లో ఇది 40 శాతంగా ఉందన్నారు. మంత్రి సీతక్క ప్రసంగాన్ని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రశంసించారు.

## అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు

(మొదటి పేజీ తరువాయి)

తనకు చాలా గౌరవంగా ఉందని ట్రూత్ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇవి దాదాపు వెంటనే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఈ విషయంపై అందిరికి ధన్యవాదాలు అని రాసుకొచ్చారు. చట్టపరమైన మరో అధికారాన్ని అమలు చేసే వరకు ఈ కొత్త సుంకం అమల్లో ఉంటుందని వైట్ హౌస్ అధికారి ఒకరు పేర్కొన్నారు. వాణిజ్య భాగస్వాములు అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలు ప్రకారం టారిఫ్‌లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. భారత్ 10 శాతం టారిఫ్ చెల్లించాలా అలాగే ఇది గతంలో ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకానమీక్ పవర్ యాక్ట్(ఐఈఈపీఏ) కింద విధించిన టారిఫ్‌లను భర్తీ చేస్తారా అని ప్రశ్నకు వైట్‌హౌస్ అధికారి ఈ మేరకు స్పందించారు. ఈ 10 శాతం గ్లోబల్ టారిఫ్ అనేది అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేపట్టిన రక్షణాత్మక వాణిజ్య విధానంలో భాగమని పేర్కొన్నారు. చెల్లింపుల సమతుల్యత లోటును తగ్గించడం, అన్యాయ వాణిజ్య విధానాలను పరిష్కరించే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మరోవైపు రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్న చమురు కొనుగోళ్లను భారత్ తన అభ్యర్థన మేరకు గణనీయంగా తగ్గించిందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. భారత్‌తో తనకు అద్భుతమైన సంబంధం ఉందని తెలిపారు. వైట్‌హౌస్‌లో అమెరికా సుప్రీంకోర్టు తను విధించిన టారిఫ్‌లను రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక భారత్‌తో ట్రేడ్ డీల్ కొనసాగుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. పరస్పర టారిఫ్‌లను 18 శాతానికి తగ్గించిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కొత్త చట్టపరమైన మార్గాల ద్వారా కొనసాగుతాయని సంకేతాలు ఇచ్చారు. ఇదిలా ఉండగా, సుంకాలతో భారత్- పాక్ యుద్ధాన్ని పరిష్కరించినట్లు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. 'నేను పరిష్కరించిన 8 యుద్ధాల్లో 5 యుద్ధాలను టారిఫ్‌ల ద్వారా ముగించాను. మీకు నచ్చినా, నచ్చకపోయినా నేను 8 యుద్ధాలను ముగించాను. అందులో భారత్-పాకిస్థాన్ వంటి అణు యుద్ధానికి దారితీసే పెద్ద వివాదాలు కూడా ఉన్నాయి. గురువారం జరిగిన పీస్ బోర్డ్ సమావేశంలో పాకిస్థాన్ ప్రధానమంత్రి మాట్లాడుతూ, అధ్యక్షుడు ట్రంప్ జోక్యం వల్ల 3.5 కోట్ల ప్రాణాలు కాపాడారని అన్నారు. వారు చాలా ప్రమాదకర చర్యలకు సిద్ధమవుతున్నారు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.భారత్-పాక్ ఘర్షణ సమయంలో 10 యుద్ధవిమానాలు కూల్చివేసినట్లు ట్రంప్ తెలిపారు. గురువారం 11 విమానాలు కూల్చివేశారని చెప్పిన ఆయన, ఇప్పుడు సంఖ్యను 10కి తగ్గించారు. ఆ యుద్ధం అణు యుద్ధానికి దారితీసేలా సాగుతోందని అన్నారు. దానిని టారిఫ్‌ల ద్వారానే ఆపినట్లు చెప్పారు. ఇరు దేశాలకు యుద్ధం చేయాలనుకుంటే చేయండని, కానీ అమెరికాతో వ్యాపారం చేయలేరు తేల్చి చెప్పాను. ప్రతి దేశంపై 200 శాతం టారిఫ్ విధిస్తాను హెచ్చరించాను. దీంతో ఇరుదేశాలు ఫోన్ చేసి విరమణ ఒప్పందానికి వచ్చినట్లు చెప్పారని ట్రంప్ పేర్కొన్నారు.మరోవైపు తన పన్నుల విధింపు అధికారాన్ని కట్టడి చేస్తూ అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. శ్వేతసౌధంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన న్యాయవ్యవస్థపై ధ్వజమెత్తారు. ఈ తీర్పు దేశానికి తీరని అవమానమని, కొందరు న్యాయమూర్తులకు దేశం కోసం సరైన నిర్ణయం తీసుకునే ధైర్యం లేదని విమర్శించారు. అంతటితో ఆగకుండా, ఈ తీర్పు వెనుక 'విదేశీ ప్రయోజనాలు' ఉన్నాయని, న్యాయమూర్తులు బయటి వ్యక్తుల ప్రభావానికి లోనయ్యారని సంచలన ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు తనను ఆపలేదని ట్రంప్ స్పష్టం చేశారు. పాత చట్టం కింద వేసిన పన్నులను కోర్టు కొట్టివేస్తే, తక్షణమే 'సెక్షన్ 122' కింద 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. "నేను ఎంత పన్ను వేయాలనుకుంటే అంత వేస్తాను.

పాత చట్టాల కంటే ఇప్పుడు మా దగ్గర ఉన్నవి చాలా శక్తిమంతమైనవి. అవసరమైతే ఏ దేశంపైనైనా వాణిజ్య దిగ్బంధం విధిస్తాను, ఇతర దేశాల వాణిజ్యాన్ని దెబ్బతీసే అధికారం నాకుంది" అంటూ ఆయన తన దూకుడును ప్రదర్శించారు. సుంకాల విధింపు వల్ల అమెరికాలో పరిశ్రమలు కళకళలాడుతున్నాయని ట్రంప్ చెప్పుకొచ్చారు. జార్జియాలోని ఒక స్టీల్ ప్లాంట్ యజమాని తనను కలిసి "సార్, మిమ్మల్ని ముద్దు పెట్టుకోవాలని ఉంది" అని అన్నారని ఆయన గుర్తు చేసుకున్నారు. విదేశీ వస్తువుల దిగుమతి ఆగిపోవడంతో అమెరికాలో నిరు ద్యోగం తగ్గిందని, స్టాక్ మార్కెట్ 50 వేల మార్కును దాటిందని ఆయన గర్వంగా ప్రకటించారు. సుప్రీం కోర్టు తీర్పుతో గతంలో వసూలు చేసిన సుమారు 175 బిలియన్ డాలర్ల పన్ను ఆదాయం ఇప్పుడు అనిశ్చితిలో పడింది. ఆ డబ్బును వెనక్కి ఇవ్వాల్సి ఉంటుందా అన్న ప్రశ్నకు.. "కోర్టు ఆ విషయం గురించి చర్చించలేదు, దీనిపై మరో ఐదేళ్ల పాటు కోర్టులో పోరాటం సాగుతుంది" అని ట్రంప్ దాటవేశారు.

## అందుబాటులోకి ఢిల్లీ-మీరట్ నమో భారత్ కారిడార్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 ప్రజావినికిడి,** ఢిల్లీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం మీరట్‌లో పర్యటించి సుమారు రూ.12,930 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పర్యటనలో భాగంగా 82 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ 'నమో భారత్' రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్కారిడార్‌ను పూర్తిస్థాయిలో జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ 'మీరట్ మెట్రో' సేవలను కూడా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి మీరట్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. తాజా ప్రారంభోత్సవంతో ఢిల్లీలోని సారాయ్ కాలే ఖాన్ నుంచి మీరట్‌లోని మోదీపురం వరకు ప్రయాణ సమయం కేవలం 58 నిమిషాలకు తగ్గనుంది. ఇంతకుముందు ఈ ప్రయాణానికి దాదాపు మూడు గంటల సమయం పట్టేది. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే మీరట్ మెట్రో, దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో వ్యవస్థగా నిలవనుంది. మరో విశేషమేమిటంటే, ఒకే రైల్వే ట్రాక్‌పై రీజనల్ రైలు (నమో భారత్), లోకల్ మెట్రో (మీరట్ మెట్రో) నడవడం దేశంలో ఇదే తొలిసారి. ఈ కొత్త విధానం పట్టణ రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రద్దీ తగ్గడంతో పాటు పర్యావరణ హితమైన రవాణాకు మార్గం సుగమం అవుతుందని ప్రభుత్వం తెలిపింది.

## ఢిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

(మొదటి పేజీ తరువాయి)

చౌక్ ప్రాంతంలోని ఒక దేవాలయంపై ఐఈడీతో దాడి చేసేందుకు ఉగ్రవాదులు వ్యూహం పన్నుతున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఫిబ్రవరి 6న పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లోని ఒక మసీదులో జరిగిన పేలుడుకు ప్రతీకారంగా, భారత్‌లోని ప్రముఖ ధార్మిక స్థలాలపై దాడులు చేయాలని లష్కరే ప్లాన్ చేస్తోందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. కేవలం ఢిల్లీలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలు కూడా ఉగ్రవాదుల హిట్ లిస్టులో ఉన్నట్లు తెలుస్తోంది. గత ఏడాది నవంబర్ 10న ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో 12 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఆ ఘటనపై దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో మరోసారి ఎర్రకోట పరిసర ప్రాంతాలపై ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు రావడం దేశ రాజధానిలో కలకలం రేపుతోంది.

## దేశం నుంచి చొరబాటుదార్లను తరిమేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. అస్సాంలోని కామ్‌రూప్‌లో పోలీస్ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఓ సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. చొరబాటుదారుల ఆక్రమణల నుంచి విడిపించిన స్థలంలోనే ఈ కొత్త క్యాంపస్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు.చొరబాటుదారులను వారు ఆక్రమించిన స్థలాల నుంచి తరిమికొట్టినంత మాత్రాన సమస్య తీరిపోదు. వారు మరోచోట స్థిరపడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వారిని మొత్తంగా దేశం నుంచే బయటకు పంపించాలి. అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారు. కానీ.. కాంగ్రెస్ ఆ పని చేయబోదు. ఎందుకంటే వారే ఆ పార్టీకి ఓటు బ్యాంకు' అని అమిత్ షా ఆరోపించారు. చొరబాటుదారులను రక్షించాలనే హస్తం పార్టీ విధానాలు.. అస్సాంకు ముప్పుగా మారాయని విమర్శించారు. ఒకవేళ వారిపై చర్యలు తీసుకునే విషయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటే.. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ విషయాన్ని పొందుపర్చాలని సవాల్ విసిరారు.రానున్న ఐదేళ్లలో ఈశాన్య భారతంలో అస్సాం పారిశ్రామిక కేంద్రంగా మారుతుందని అమిత్ షా చెప్పారు. అనంతరం గువాహటిలో నిర్వహించిన సీఆర్పీఎఫ్ డే పరేడ్‌లో పాల్గొన్నారు. శౌర్యపరాక్రమాలు, దేశభక్తిలో అందరికీ ఆదర్శంగా సీఆర్పీఎఫ్ నిలుస్తోందని పేర్కొన్నారు.

## ఆరు రాష్ట్రాల్లో పూర్తయిన సర్ ప్రక్రియ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 ప్రజావినికిడి,** ఆరు రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తయింది. ఆ వివరాలను ఎన్నికల కమిషన్ శనివారంనాడు విడుదల చేసింది. రివిజన్ పక్రియలో భాగంగా ఆయా రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో అనర్హత కలిగిన ఓటర్లను జాబితా నుంచి తొలగించింది. తాజాగా విడుదల చేసిన జాబితాలో అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల కంటే గుజరాత్‌లో అత్యధికంగా ఓటర్ల తొలగింపు చోటుచేసుకుంది. రికార్డు స్థాయిలో 68 లక్షల 12 వేల 711 మందిని జాబితా నుంచి తొలగించింది. ఎస్ఐఆర్ పక్రియకు ముందు 5,08,43,436 మంది ఓటర్లు ఉండగా అది ప్రస్తుతం 4,40,30,725కు తగ్గింది. మధ్యప్రదేశ్‌లో 34,25,078 మందిని ఓటర్ల జాబితా నుంచి తొలగించింది. దీంతో ఓటర్ల సంఖ్య 5,74,06,143 నుంచి 5,39,81,065కు తగ్గింది. తర రాష్ట్రాల్లోనూ గణనీయంగా ఓటర్ల జాబితాలో సవరణలు చేటుచేసుకున్నాయి. రాజస్థాన్‌లో ఓటర్ల సంఖ్య 5,46,56,215 నుంచి 5,15,19,929 మందికి తగ్గింది. ఛత్తీస్‌గఢ్‌లో 2,12,30,737 నుంచి 1,87,30,914కు, కేరళలో 2,78,50,855 నుంచి 2,69,53,644కు తగ్గింది. గోవాలో ఓటర్ల సంఖ్య 11,85,034 నుంచి 10,57,566కు తగ్గింది. కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ ఐలాండ్స్‌లో 52,364 మందిని జాబితా నుంచి తొలగించారు. దీంతో ఓటర్ల సంఖ్య 3,10,404 నుంచి 2,58,040కి తగ్గింది. పుదుచ్చేరిలో ఓటర్ల సంఖ్య 10,21,578 నుంచి 9,44,211 మందికి, లక్షద్వీప్‌లో 57,813 నుంచి 57,607కు తగ్గింది. ఓటర్ల మరణం, శాశ్వతంగా నివాసస్థలాల మార్పు, పలుచోట్ల రిజిస్టర్ చేయించుకోవడం, ఇతర అనర్హత కారణాల వల్ల ఓటర్ల తొలగింపు జరిగిందని, కొత్త ఓటర్లకు జాబితాలో చోటు కల్పించామని ఈసీ తెలిపింది. ఎన్నికల జాబితా అప్‌డేట్ అనేది నిరంతర పక్రియ అని, అర్హత కలిగిన పౌరులు అప్లయ్ చేసుకోవడం, ఎంట్రీల కరెక్షన్ వంటివి చేసుకోవచ్చని పేర్కొంది.

## గ్రామీణ ప్రాంతాల్లో గడచిన 12 ఏండ్లల్లో ఒక్క ఇల్లు కూడా లేదు

(మొదటి పేజీ తరువాయి)

విస్మరించిన ఆనాటి ప్రభుత్వం పది సంవత్సరాలల్లో కేంద్రం నుండి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు గ్రామీణ ప్రాంతాలకు ఇండ్లు మంజురు చేయాలని గడిచిన రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వానికి పదేపదే విజ్ఞప్తి చేస్తూనే ఉన్నాం. కానీ కేంద్రం నుంచి సానుకూల స్పందన రావడం లేదు. కనీసం ఈ ఆర్థిక సంవత్సరంలోనైనా గ్రామీణ ప్రాంతాలకు 3 లక్షల ఇండ్లు మంజురు చేయాలని కేంద్రాన్ని కోరారు. కేంద్ర వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా శనివారం హైదరాబాద్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయనతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గృహ నిర్మాణానికి సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో గృహ నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పది సంవత్సరాలలో సంవత్సరానికి కనీసం పదివేల ఇండ్లను కూడా నిర్మించలేదు. పైగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రెండేళ్ల క్రితం రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన మా ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వచ్చే మూడు సంవత్సరాలలో రాష్ట్రం లో అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజురు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం చేయూతనిస్తే ఈ కార్యక్రమం మరింత వేగవంతం అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం గతంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 1.0లో భాగస్వామ్యం కాలేదు. తెలంగాణ రాష్ట్రంలో గత 12 ఏళ్లలో ఏర్పడిన పెండింగ్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని పరిస్థితులను అర్థం చేసుకొని ఈ ఆర్థిక సంవత్సరములో 3 లక్షలు, వచ్చే ఏడాది మరో రెండు లక్షల ఇండ్లను మజూరు చేయాలని' మంత్రి పొంగులేటి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కి విజ్ఞప్తి చేశారు. పేద కుటుంబాలకు సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసాన్ని కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, పేదలకు సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 22 ఫిబ్రవరి 2026

# మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్ బాధితులకు అండగా ఆమ్ ఆద్మీ పార్టీ




**ప్రజావినికిడి, (హిమాయత్‌నగర్):** మూసి బ్యూటిఫికేషన్ ప్రాజెక్ట్‌లో భాగంగా గాంధీ సరోవర్ పేరుతో రూ. 5,000 కోట్ల వ్యయంతో మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించడం పై మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్ నివాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారి ఇళ్లను కూల్చివేసి, అక్కడ గాంధీ విగ్రహం నిర్మాణం చేపట్టడంపై ఆమ్ ఆద్మీ పార్టీ విమర్శించింది. మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకించడం లేదు. పేద ప్రజల ఇళ్లను కూల్చి, వారిని రోడ్డుపైకి నెట్టివేసి, వారి జీవనాధారాలను నాశనం చేసి భారీ వ్యయంతో విగ్రహం నిర్మించడం తీవ్ర అభ్యంతరకరం. విగ్రహం ఏర్పాటు చేయాలనుకుంటే ఇతర అనుకూల ప్రదేశాల్లో చేయవచ్చు.కానీ పేదల ఇళ్లను తొలగించి వారి జీవనోపాధిపై ప్రభావం చూపించడం ప్రభుత్వానికి సరికాదు.ప్రస్తుతం పరీక్షల సమయం కావడంతో,అక్కడి విద్యార్థులు, కుటుంబాలను ఎలాంటి భయభ్రాంతులకు గురి చేయొద్దని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని కోరింది.మహాత్మా గాంధీ ఆశయాలు పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, అహింసపై ఆధారపడి ఉన్నాయి.

ఆ ఆశయాలను విస్మరించి పేదల ఇళ్లను కూల్చడం అనైతిక చర్య. మూసి బ్యూటిఫికేషన్ పేరుతో పెద్ద కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చే విధానాలు అవలంబించకుండా,ప్రజల ప్రయోజనాలను కాపాడేలా ప్రాజెక్ట్ డీపీఆర్ ను సవరించాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల ఇళ్లపై ఏ విధమైన అన్యాయం జరిగితే ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజా పోరాటాలకు సిద్ధంగా ఉంటుందని హెచ్చరించారు.

# ఘనంగా 7వ,గట్టు ఘుడి కామరాజు ఉత్సవాలు




**ప్రజావినికిడి,(వాజేడు):**
చెరుకూరు గ్రామంలో ఆదివాసీ కుటుంబాలకు చెందిన 7 వ గట్టు ఇంటి ఇలావేల్పు దేవుడైన శ్రీ ఘుడి కామరాజు స్వామివారి మహోత్సవం 18, 19,20,21 తేదీలలో నాలుగు రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా,ఆధ్యాత్మిక వైభవంతో ఘనంగా నిర్వహించబడింది

పాయం అట్టం, మడప వంశస్తులు అలాగే వాజేడు, వెంకటాపురం కుటుంబాల ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవం గ్రామ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచింది. సుమారు 55 సంవత్సరాల క్రితం గ్రామానికి విచ్చేసిన స్వామివారు మళ్లీ ఇప్పుడు గ్రామంలోకి రావడం గ్రామ ప్రజలకు అపూర్వమైన అదృష్టంగా భావించబడింది. ఇన్ని దశాబ్దాల తర్వాత స్వామివారి దర్శనం లభించడం ప్రతి కుటుంబానికీ హర్షం,గర్వం,భక్తి కలయికగా మారింది. గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయి,ప్రతి ఇంటిలో దీపాలంకరణలు, పూలతోరణాలు, మంగళ వాయిద్యాల నడుమ ఉత్సాహభరితంగా వేడుకలు జరిగాయి.

**మొదటి రోజు కార్యక్రమాలు**

మహోత్సవం తొలి రోజు స్వామివారి ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిందిమంగళ వాయిద్యాలు, వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారిని ఆలయంలో ప్రతిష్ఠించారు. గ్రామ పెద్దలు, కుటుంబ ప్రతినిధులు ఆదివాసీ సంప్రదాయ పద్ధతిలో పూజలు సమర్పించారు.

**రెండవ,మూడవ రోజు**

ఈ రోజుల్లో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, హారతులు, మొక్కుల కార్యక్రమాలు భక్తుల సమక్షంలో శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. మహిళలు దీపారాధనలు నిర్వహించి, యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాత్రివేళ భక్తి గీతాలు,భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడడంతో గ్రామమంతా ఆధ్యాత్మిక ఆనందంతో కళకళలాడింది.

**నాలుగవ రోజు మహాపూర్ణాహుతి**

చివరి రోజు మహాపూర్ణాహుతి, సమిష్టి హారతి, తీర్థప్రసాద వితరణతో మహోత్సవం ముగిసింది. అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు కూడా ప్రసాదం పంపిణీ చేశారు. వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని ఆశీర్వాదాలు పొందారు.

భక్తులు తమ కోరికలు నెరవేరాలని మొక్కులు పెట్టుకొని, నెరవేరిన మొక్కులను తీర్చుకొని స్వామివారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనేక కుటుంబాలు స్వామివారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించాయి.

**నిర్వహణ కమిటీ పాత్ర**

ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో నిర్వహణ కమిటీ సభ్యులు పాయం వేణుగోపాల్, పాయం ఆంజనేయులు, అట్టం శ్రీనివాస్, అట్టం శివకృష్ణ, మడప మధు, పాయం సత్యనారాయణ, పాయం జానకిరావు విశేష కృషి చేశారు. ప్రతి చిన్న అంశాన్ని శ్రద్ధగా పర్యవేక్షిస్తూ కార్యక్రమాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా జరిగేలా సమన్వయం చేశారు. గ్రామ యువత,మహిళా సంఘాలు,పెద్దలు అందరూ కలిసి ఐకమత్యంతో సేవలు అందించారు.

ఈ నాలుగు రోజుల మహోత్సవం భక్తి, సంప్రదాయం, కుటుంబ బాంధవ్యాలు, గ్రామ ఐకమత్యానికి ప్రతీకగా నిలిచింది.

శ్రీ ఘుడి కామరాజు స్వామివారి కృపా కటాక్షాలు గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని నిర్వహణ కమిటీ హృదయపూర్వకంగా ఆకాంక్షించింది.

# రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం



**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**
జిల్లా లోని ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 23వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.


# మొబైట్ షాపులో షార్ట్ సర్క్యూట్

## అగ్నిప్రమాదంలో పది లక్షల ఆస్తి బుగ్గి

నల్లగొండ,ఫిబ్రవరి21**ప్రజావినికిడి,** నల్గొండ జిల్లాలో శనివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో భారీ ఆస్తి నష్టం సంభవించింది. నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని సాయి విఘ్నేశ్వర ఆటోమొబైల్ షాప్‌లో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు ప్రాథమిక సమాచారం. స్థానికులు.. పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు. అక్కడికి చేరుకున్న పోలీసులు,ఫైర్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షాప్‌లో నుంచి ఒక్కసారిగా పొగ వ్యాపించింది. కాసేపటికే మంటలు వేగంగా వ్యాపించడంతో షాపులో ఉన్న స్పేర్ పార్ట్స్, వాహనాలకు సంబంధించిన సామగ్రి అగ్నికి ఆహుతైంది. గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే అప్పటికే షాప్‌లో ఉన్న సామగ్రి పూర్తిగా కాలిపోయినట్లు తెలుస్తోంది. ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.10 లక్షల ఆస్తి నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని అధికారులు భావిస్తున్నారు. విద్యుత్ వైర్లలో లోపం వల్ల మంటలు చెలరేగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలుసుకునేందుకు అధికారులు విచారణ చేపట్టారు. ఈ ఘటనతో స్థానిక వ్యాపారులు అప్రమత్తమయ్యారు. విద్యుత్ పరికరాలు, వైరింగ్ వ్యవస్థలను తరచూ తనిఖీ చేయించుకోవాలన్ని ఫైర్ సేఫ్టీ అధికారులు సూచించారు.

----

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది: ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



బాధిత భర్త సత్యనారాయణ కు రెండు లక్షల పదివేల రూపాయల ఎల్.ఓ.సీ.ఆందజేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
హస్తినపురం డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ నందు నివాసం ఉండే అండాలు రక్త బలహీనతలకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2,10,000(రెండు లక్షల పదివేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ, పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఓరుగంటి వెంకటేష్,చంద్రశేఖర్ రెడ్డి,మల్లేశ్ గౌడ్,పులివెంకట్,పాండు,చందు యాదవ్ పాల్గొన్నారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు,రాఘవేంద్రాచార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్,సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం పట్టణానికి చెందిన తులసి రామ్ రాథోడ్ 25 కేజీల బియ్యం 5 కిలోల నూనెను అందజేశారు. అదేవిధంగా పట్టణానికి చెందిన గుమ్మడవెల్లి ప్రకాష్ 500 రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా వారిని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, ఎంసాని నర్సింలు, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, లక్ష్మారెడ్డి,గడ్డమీద రమేష్,శంకర్ గౌడ్,యాదగిరి, రఘునందన్ రెడ్డి,క్యాసెట్ శ్రీనివాస్,సుప్ప నర్సింలు, నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య,వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య,పి.ప్రవీణ్ గౌడ్,పద్మా వెంకటేష్,జగన్,గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్,రమేష్,రవి, హనుమంత్ రెడ్డి,రవీందర్, నరసింహులు,మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య,భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శవం మీద నుండి బంగారం దొంగలించిన ఇద్దరు నేరస్తుల అరెస్టు

**అరెస్ట్ చేసిన షాద్ నగర్ పోలీసులు,వివరాలు వెల్లడించిన సీఐ విజయ్ కుమార్..**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**శవం మీద నుండి బంగారం దొంగలించిన ఇద్దరు నేరస్తులను షాద్ నగర్ పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి దొంగలించబడిన రెండు తులాల బంగారం చైన్ ను స్వాధీన పరుచుకుని నిందితులను అరెస్టు చేసినట్లు సిఐ విజయ్ కుమార్ తెలిపారు.పూర్తి వివరాల్లోకి వెళితే తుర్క యాంజల్ కు చెందిన పుల్లగుర్రం పురుషోత్తం రెడ్డి అను వ్యక్తి అతని స్నేహితులతో కలిసి తీర్థయాత్రకు పోయి తిరుగు ప్రయాణంలో బూర్గుల శివారులోని ఎస్ ఎస్ దాబా వద్ద ఇదే నెల 17వ తేదీన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా అతని మృతదేహాన్ని అతని సోదరుడు విజయానంద్ రెడ్డి ఇంటికి తీసుకెళ్లిన తర్వాత పరిశీలించగా మృతదేహంపై బంగారు చైన్ కనిపించకపోవడంతో అతను షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు స్వీకరించిన అనంతరం పోలీసులు విచారణ ప్రారంభించగా ఫిబ్రవరి 21వ తేదీన నమ్మదగిన సమాచారం మేరకు పట్టణ పోలీసులు నిందితులైనటువంటి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాలో లేబర్ గా పనిచేస్తున్న కడియాల కుంట తండాకు చెందిన మూడవత్ లోక్య నాయక్, డ్రైవర్ గా పనిచేస్తున్న అడ్డాకుల మండలం శాఖాపూర్ గ్రామానికి చెందిన గోదా రవికుమార్ గౌడ్ లను అరెస్టు చేసి విచారించగా ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకొని అక్కడికి వెళ్లి ప్రమాద స్థలం నుండి శవాన్ని తరలించే క్రమంలో శవం మెడలో ఉన్న బంగారం చైన్ తీసుకుని తర్వాత అమ్ముకుని డబ్బులు తీసుకుందామనే ఉద్దేశంలో తమ వద్దే దాచుకున్నామని అంగీకరించినట్లు,నిందితుల వద్ద నుండి రెండు తులాల బంగారు చైన్ ను స్వాధీన పరచుకున్నట్లు పోలీసులు తెలిపారు. షాద్ నగర్ డీసీపీ సిహెచ్ శిరీష,షాద్ నగర్ ఏసీపీ ఎస్ లక్ష్మి నారాయణ పర్యవేక్షణలో,పట్టణ సీఐ విజయ్ కుమార్ అలాగే డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేసు విచారణాదికారి క్రైమ్ డిటెక్టివ్ సబ్ ఇన్స్పెక్టర్ జి.శివ రెడ్డి, క్రైమ్ టీం హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ రవీందర్,మోహన్, కర్ణాకర్,జాకీర్,రాజు కేసు ను ఛేదించడం లో కీలక పాత్ర వహించినందున వారికి తగిన రివార్డ్ లను పై అదికారుల ద్వారా ఇప్పించడం జరుగుతుందని సిఐ విజయ్ కుమార్ తెలిపారు.

# యువ నాయకత్వానికి గుర్తింపు

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడిగా ఆకాష్ నాయక్ ఎన్నిక

## -విద్యార్థి హక్కుల కోసం విస్తృతంగా పోరాటం కొనసాగిస్తా.ఆకాష్ నాయక్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు విజయవంతంగా ముగిశాయి.రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థి ప్రతినిధులు, నాయకులు పాల్గొని మహాసభలు విజయ వంతం చేశారు.మహాసభల సందర్భంగా నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శిగా సేవలందిస్తున్న ఆకాష్ నాయక్‌ను ఆయన చేసిన నిరంతర కృషి, విద్యార్థి సమస్యలపై చురుకైన పోరాటాలను గుర్తించి రాష్ట్ర సమితి సభ్యుడిగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ,తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థుల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం, ఫీజుల భారం తగ్గింపు వంటి అంశాలపై మరింత చురుకుగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.ఆయన ఎన్నిక పట్ల రంగారెడ్డి జిల్లా ఏఐఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.యువ నాయకత్వంతో రాష్ట్రంలో విద్యార్థి ఉద్యమాలు మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## షాద్22వ వార్డులో తాగునీటి సమస్యకు పరిష్కారం



**ప్రజా వినికిడి,(షాద్ నగర్):**మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో గత రెండు నెలలుగా తాగునీటి బోరు రిపేర్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ సమస్యను గుర్తించిన నూతన కౌన్సిలర్,బిఆర్ఎస్ నాయకురాలు శ్రీమతి అనిత రఘునాథ్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బోరు మోటార్‌ను మరమ్మతు చేయించి తిరిగి సక్రమంగా నడిచేలా చర్యలు తీసుకున్నారు.ఆమె చొరవతో కాలనీలో తాగునీటి సరఫరా పునరుద్ధరించబడింది.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ,కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్ కాలనీ సమస్యలను తమ సమస్యలుగా భావించి వెంటనే స్పందించడం అభినందనీయమని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించడం నిజమైన ప్రజాప్రతినిధి లక్షణమని వారు అభిప్రాయపడ్డారు."కౌన్సిలర్ అంటే ఇలానే ఉండాలి.ప్రత్యేక శ్రద్ధతో కాలనీ అభివృద్ధి కోసం కృషి చేయాలి" అని కాలనీవాసులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్,యూసుఫ్ బాయి,కృష్ణయ్య, ఏకుల ప్రవీణ్,సత్యమ్మ, ఖాజాబీ తదితర కాలనీవాసులు పాల్గొని కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి నివాసంపై దాడి యత్నం

### ప్రజాస్వామ్యంపై దాడి..రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**భారతీయ జనతా పార్టీ కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి నివాసంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి యత్నించడాన్ని రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.ఒక ప్రజాప్రతినిధి ఇంటిపై దాడి చేయడానికి ప్రయత్నించడం అధికార కాంగ్రెస్ అహంకారానికి,దుర్మార్గపు రాజకీయాలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని,విభిన్న అభిప్రాయాలను సహించలేని స్థితిలో అధికార పక్షం ఉందని విమర్శించారు.వెంకటరమణారెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరించలేక, ఆయన నివాసంపై రౌడీ మూకలను పురమాయించడం కాంగ్రెస్ ప్రతీకార రాజకీయానికి అద్దం పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కామారెడ్డిలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అలాగే రేవంత్ రెడ్డిలను ఓడించడాన్ని జీర్ణించుకోలేక,ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీని ఒంటరిగా ఎదుర్కోలేక కాంగ్రెస్,భారత్ రాష్ట్ర సమితి కలిసి కక్ష రాజకీయాలకు పాల్పడుతున్నాయని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఆరోపించారు.ప్రజల తీర్పును గౌరవించడం నేర్చుకోవాలని,హింసా రాజకీయాలను తక్షణమే నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య పరిరక్షణలో బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.ం

## పెన్షనర్స్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సన్మానాలు

### షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ లకు




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో ఘన విజయం సాధించిన మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన అగ్గనూరు బసవేశ్వర్,వైస్ చైర్మన్ అందే మోహన్,రెండో వార్డ్ కౌన్సిలర్ బచ్చలి నరేష్,25 వార్డు కౌన్సిలర్ పెంటయ్య షాద్ నగర్ పెన్షనర్స్ సంఘ భవనంలో రామరావు అధ్యక్షతన పెన్షనర్స్ సంఘ సభ్యుల సమక్షంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రామారావు,సరాపు జగదీశ్వర్ జిల్లా అధ్యక్షులు,సత్య నారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి ,శ్రీ నందిగామ సురేష్ కుమార్ షాద్నగర్ ప్రధాన కార్యదర్శి,శ్రీ సుధాకర్ రెడ్డి కోశాధికారి,కార్యవర్గ సభ్యులు జనార్ధన్,శ్రీ బిశ్వ కృష్ణయ్య,శ్రీ మందారం నరసింహులు,ఈశ్వరయ్య, రంగరాజకుమార్, శ్రీ వెంకటరమణశ్రీమతి శ్యామల,శ్రీమతి విజయలక్ష్మి, పెద్దలు శ్రీ గోపాలరావు స్వరాజ్ బాబు తదితరులు పాల్గొని కార్యక్రమాన్నీ విజయవంతం చేశారు,ఈ సందర్భంగాఅగునూరు బసం, అందే మోహన్ మాట్లాడుతూ పెన్షనర్స్ దీవెనలు ఉండాలని,షాద్ నగర్ పట్టణాన్ని మీ యొక్క సలహాలు సూచనలు తో ఇంకా సుందరంగా తీర్చిదిద్దుతామని,సభాముఖంగా తెలుపడం జరిగింది,అలాగే ఏ సమస్య ఉన్న పెన్షనర్స్ ఒక ఫోన్ కాల్ చేస్తే ఆ సమస్య పరిష్కరించడంలో ముందు ఉంటామని సభికుల హర్షధ్వనాల మధ్య ప్రకటించడం జరిగింది.

## కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### బైక్‌ను ఢీకొన్న కారు.. ఇద్దరు మృతి

కరీంగనర్,**ప్రజావినికిడి,**:కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి రాజీవ్ రహదారిపై బైక్ ను కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్ పై వెళ్తోన్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. హుస్నాబాద్ నుంచి తోటపల్లికి వెళ్తుండగా కొత్తపల్లి దగ్గర ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనతో కాసేపు హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. స్తానికుల సమాచారంతో ఘటనా స్తలానికి వచ్చిన పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులు అవదూత శ్రీనివాస్, శ్రీరామ రామచంద్రంగా గుర్తించారు. వీరిద్దరూ బొమ్మనపల్లి మండలం చిరుగుమామిడి గ్రామస్తులుగా గుర్తించారు పోలీసులు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో స్తానికులు శోకసంద్రంలో మునిగిపోయారు

# మున్సిపల్ పాలనలో 'మహిళా' ముసుగు

## గెలిచింది భార్యలైతే. సన్మాన ఆడంబరాలు భర్తలకా.

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ప్రజాస్వామ్యంలో మహిళలకు సముచిత స్థానం కల్పించాలని, స్థానిక సంస్థల్లో వారికి 50 శాతం రిజర్వేషన్లు కల్పించింది ప్రభుత్వం. ఆశించినట్లుగానే మహిళలు ఎన్నికల్లో పోటీ చేసి,ఘన విజయం సాధించి కౌన్సిలర్లుగా బాధ్యతలు చేపట్టారు. కానీ, షాద్‌నగర్ మున్సిపాలిటీలో ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే.. మహిళా సాధికారత అనేది కేవలం కాగితాలకే పరిమితమాఅనే అనుమానం కలగక మానదు.




### సన్మానాల్లో వేదికలను అలంకరిస్తున్న భర్తలు

ఇటీవల ముగిసిన మున్సిపల్ ఎన్నికల అనంతరం విజేతలకు సన్మాన కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. అయితే, వార్డుల్లో గెలిచిన మహిళా కౌన్సిలర్లను వేదికల మీద నామమాత్రంగా కూర్చోబెట్టి, వారి భర్తలకు భారీగా సన్మానాలు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పూలమాలలు, శాలువాలతో భర్తలు మురిసిపోతుంటే, గెలిచిన మహిళా ప్రతినిధులు మాత్రం ప్రేక్షక పాత్రకే పరిమితమవుతున్నారు.ఇది చూస్తున్న సామాన్య ప్రజలు "పదవి భార్యది.. సన్మానం భర్తకాఇదేం విడ్డూరం!" అంటూ విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

### రబ్బర్ స్టాంపులుగా మారుతున్నారా

గెలిచిన మొదట్లోనే భర్తల ఆధిపత్యం ఇలా ఉంటే,రాబోయే ఐదేళ్ల పాలనలో మహిళల గొంతు కౌన్సిల్ హాల్‌లో వినిపిస్తుందాఅన్నదే అసలు ప్రశ్న. క్షేత్రస్థాయిలో వార్డు పర్యటనల నుంచి అధికారిక చర్చల వరకు భర్తలే చక్రం తిప్పుతున్నారు. ఓట్లు వేసింది మహిళా అభ్యర్థికీ అయితే, అధికార దర్పం మాత్రం వారి భర్తలు ప్రదర్శిస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### పాత పద్ధతికి స్వస్తి పలికేది ఎప్పుడు

గతంలోనూ ఇలాంటి 'ప్రతినిధి భర్తల' సంస్కృతి ఉండేది. కొత్త పాలకవర్గం వచ్చాకైనా ఈ పద్ధతి మారుతుందని ఓటర్లు ఆశించారు. కానీ, షాద్‌నగర్‌లో మళ్లీ పాత దృశ్యాలే పునరావృతమవుతున్నాయి. పదవిలో ఉన్న మహిళలు తమ బాధ్యతలను స్వయంగా నిర్వహించకుండా,భర్తల నీడలో ఉండటం వల్ల మహిళా రిజర్వేషన్ల ఆశయం దెబ్బతింటోంది.ఈ వింత పోకడలపై సామాజిక కార్యకర్తలు మండిపడుతున్నారు.ఇప్పటికైనా మహిళా ప్రజాప్రతినిధులు చొరవ చూపి, తమ స్వశక్తితో పాలన సాగించాలని,భర్తల పెత్తనానికి చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.ఈ కొత్త పాలకవర్గం మార్పు దిశగా అడుగులు వేస్తుందో లేక 'భర్తల ఆధిపత్యం'లోనే కొనసాగుతుందో వేచి చూడాలి.

## కొందుర్గు మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని కొందుర్గు మండలంలో వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్...ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కొందుర్గు మండల కేంద్రంలో,పలు గ్రామాల్లో హై లెవెల్ బ్రిడ్జిలు, అందుబాటులో ఉన్న హెచ్ఎండిఏ నిధులతో శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు.ఏది ఏమైనా కొందుర్గు మండలం అభివృద్ధి కావాలనే ఆకాంక్షతో అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు,నాయకులు పార్టీలకు అతీతంగా పూర్తి సహకారం ఉంది కాబట్టి రాబోవు మూడు సంవత్సరాలలో మండలం యొక్క రూపు రేఖలు మారబోతున్నాయిముందు ముందు కూడ అందరి సహకారం తీసుకొని ముందుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రభాకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నరేందర్,వార్డ్ మెంబర్ దుర్గని శివ మాట్లాడుతూ, కొందుర్గు మండల కేంద్రంలో 15 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కొందుర్గు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొందుర్గు మండలాల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేసుకోవడం జరిగిందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి కొందుర్గు మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కి శంకుస్థాపన చేయడం జరిగింది అని అన్నారు. రాబోవు రోజుల్లో కూడా కొందుర్గు మండలాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రెడీగా ఉన్నారని అన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి జితేందర్ రెడ్డి, రాములు గౌడ్,కేకే.కృష్ణ, పిఎసిఎస్ చేర్మన్ దామోదర్,మల్లేష్ గౌడ్,గోవర్ధన్ రెడ్డి, అంజిరెడ్డి,గోపాల్ రెడ్డి,విక్రమ్ రెడ్డి సర్పంచ్ చౌదపురం ప్రభాకర్, మాజీ సర్పంచ్ యాదయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నరేందర్ డిప్యూటీ సర్పంచ్ చిప్ప చంద్రశేఖర్, వార్డ్ మెంబర్లు కటిక వెంకటేష్ తంగేళ్లపల్లి నవీన్, శీలం లింగం కావాలి ప్రవీణ్ కొమరబండ సునీత జంగయ్య, మద్ది శ్రీకాంత్, ఫర్హాత్ సుల్తానా శర్ఫుదిన్, బి.శ్రీను వాసవి సోమల అనూష సంజీవ దుర్గని శివ బొజ సువర్ణ, యారం శ్వేత జోసెఫ్ రెడ్డి సదుల లక్ష్మీ ముత్యాలు గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కచ్చే రాస్తే పర్యావరణ కేంద్రంలో


# అరుదైన ఔషధ మూలికా వనం

### ఆయుర్వేద పరంపర,ఆల్ హెర్బల్ ట్రెడిషనల్ సంస్థల సంయుక్త సహకారం

**జూన్ నెలలో భారీ ఎత్తున విత్తన బంతులతో పచ్చదనం పెంపు**

**సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు సింహాచలం లక్ష్మణ స్వామి,ఎం.డి. రఫియుద్దీన్‌ల పిలుపు**


**ప్రజావినికిడి, (హైదరాబాద్):**
మేడ్చల్ సమీపంలోని 'కచ్చే రాస్తే' పర్యావరణ పరిరక్షణ అవగాహన కేంద్రంలో అతి త్వరలో ఒక అద్భుతమైన 'అరుదైన ఔషధ మూలికా వనం' రూపుదిద్దుకోనుందిఈ బృహత్తర కార్యక్రమానికి ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సింహాచలం లక్ష్మణ స్వామి,ఆల్ హెర్బల్ ట్రెడిషనల్ ప్రాక్టీషనర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.డి. రఫియుద్దీన్ తమ పూర్తి సహకారం అందించనున్నారు.
ఈ వినూత్న ప్రయత్నం పట్ల 'కచ్చే రాస్తే' పర్యావరణ కేంద్రం వ్యవస్థాపకులు నందకిషోర్ హర్షం వ్యక్తం చేస్తూ ఇరువురు అధ్యక్షులను కేంద్రానికి సాదరంగా ఆహ్వానించారు. ఇటీవల మూలికా వనం,హోటల్ ది ప్లాజా తదితర ప్రాంతాల్లో వీరు సంయుక్తంగా చేపట్టిన ఔషధ మొక్కల పంపిణీ, అవగాహన సదస్సులు ఒక పచ్చని ఉద్యమంలా కొనసాగుతున్నాయని ఆయన ప్రశంసించారు. పక్షులు, జలచరాలు వృక్ష జాతులతో ఇప్పటికే ఎంతో విజ్ఞానదాయకంగా ఉన్న 'కచ్చే రాస్తే' కేంద్రంలో ఇప్పుడు ఈ ఔషధ వనాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఇక్కడి జీవవైవిధ్యం మరింత సంపూర్ణంగా మారుతుందని, సేవాభావంతో ముందుకు వచ్చిన ఈ అనువంశిక వైద్యులకు నందకిషోర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.


కచ్చే రాస్తేతో ఒప్పందం




### జూన్‌లో భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం

ఈ సందర్భంగా సింహాచలం లక్ష్మణ స్వామి మాట్లాడుతూ ఇప్పటికే అనేక అరుదైన ఔషధ మొక్కలు అంతరించిపోతున్నాయని,వాటిని రాబోయే తరాల కోసం రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. 'కచ్చే రాస్తే' కేంద్రంలో మూలికా వనాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. నగరంలోని ఇతర పార్కుల నిర్వాహకులు, ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు ముందుకు వస్తే వారి ప్రాంతాల్లో కూడా ఉచితంగా ఔషధ మొక్కల అవగాహన సదస్సులు నిర్వహించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఇప్పటికే పలు సంస్థలు తమతో ఒప్పందం చేసుకోవడానికి ముందుకు రావడం శుభపరిణామం అన్నారు.రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందుగానే విత్తన బంతులు తయారు చేస్తున్నామని, జూన్ నెలలో భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు. పర్యావరణ వేత్తలు,స్వచ్ఛంద సంస్థలు,ప్రకృతి ప్రేమికులు నిస్వార్థంగా తాము చేస్తున్న ఈ ప్రకృతి సేవలో భాగస్వాములు కావాలని,తమతో కలిసి నడవాలని సింహాచలం లక్ష్మణ స్వామి, రఫియుద్దీన్ పిలుపునిచ్చారు.


ప్రపంచంలో అతిపెద్ద పక్షి ఆస్ట్రిచ్ పక్షి గుడ్డు

### సంప్రదింపు వివరాలు

సింహాచలం లక్ష్మణ స్వామి (వ్యవస్థాపక అధ్యక్షులు, ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం – నమోదు సంఖ్య: 979/2025)

చరవాణి సంఖ్య: 9908289830

ఎం.డి. రఫియుద్దీన్ (వ్యవస్థాపక అధ్యక్షులు,ఆల్ హెర్బల్ ట్రెడిషనల్ ప్రాక్టీషనర్స్ ఆర్గనైజేషన్ – నమోదు సంఖ్య: 49/2025)

# రియల్ ప్రాజెక్టు ప్రకటనల్లో రెరా రిజిస్ట్రేషన్ తప్పనిసరి

### నిబంధనలు ఉల్లంఘించిన అమేయ, వర్టెక్స్, గోద్రేజ్ ప్రాజెక్టులు

### ఆయా సంస్థలకు షోకాజ్ నోటీసులు జారీ




హైదరాబాద్,ఫిబ్రవరి21**ప్రజావినికిడి,**:ఇల్లు/ప్లాట్/యూనిట్ అమ్మకాలపై తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ రిజిస్ట్రేషన్ లేకుండా కొనుగోలుదారులను ఆకర్షించేందుకు ముందస్తు ప్రకటనలు ఇచ్చి మోసం చేయద్దని ప్రమోటర్లు/డెవలపర్లు, ఏజెంట్లు మరియు ప్రచార మాధ్యమాలను తెలంగాణ రెరా అథారిటీ గట్టిగా హెచ్చరించింది.రెరా చట్టం ప్రకారం, 500 చదరపు మీటర్లు దాటితే మరియు8 కంటే ఎక్కువ యూనిట్లు కలిగి ఉన్న ప్రతి ప్రాజెక్టును ముందుగా తెలంగాణ రెరాలో రిజిస్టర్ చేయాలని, రెరా అథారిటీ ప్రాజెక్టు వివరాలను పరిశీలించి, రిజిస్ట్రేషన్ నంబరును మంజూరు చేసిన తర్వాతే ఆ నంబరు ద్వారా అమ్మకాలపై ప్రకటనలు చేయాలని మోటర్లు/డెవలపర్లు, ఏజెంట్లు మరియు ప్రచార మాధ్యమాలను సూచించింది. ఇందులో భాగంగా ఇటీవల రిజిస్ట్రేషన్ నంబరు పొందుపరచనిచట్టవిరుద్ధమైన ప్రకటనలు రెరా దృష్టికి రావడంతో ఆయా ప్రాజెక్టు సంస్థలకు రెరా అథారిటీ షోకాజ్ నోటీసులను జారీ చేసింది. గోద్రెజ్ ప్రాపర్టీస్, నవనామి ఎలివేట్ ప్రాజెక్టు, వర్టెక్స్ విరాట్ ప్రాజెక్టు, స్వర్గసీమ అమేయ ప్రాజెక్టు, తిరుమల హిల్స్ మొదలగు రియల్ ఎస్టేట్ కన్ స్ట్రక్షన్ కంపెనీలు ఇందులో ఉన్నాయి. కొన్ని కన్ స్ట్రక్షన్ కంపెనీలు రెరా రిజిస్ట్రేషన్ నంబరును పొందుపరిచినప్పటికీ, ఆ ప్రకటన రెరా నిబంధనల మేరకు లేనట్టు గా అథారిటీ గుర్తించింది. స్వర్గసీమ కన్ స్ట్రక్షన్ వారి అమేయ ప్రాజెక్టు ప్రకటనలో అక్షరాల సైజు, ప్రాజెక్టు పూర్తిపేరు, లేఅవుట్ గా రిజిస్టర్ చేసి, ప్రకటన మాత్రం పూర్తి రెసిడెన్షియల్ ప్రాజెక్టుగా చూపిస్తూ కొనుగోలుదారులను తప్పు దోవ పట్టించడం లాంటి ఉల్లంఘనలను గమనించిన రెరా, ఆ సంస్థకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

# రాయికల్ గ్రామంలో రైతు అనుమతి లేకుండానే ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు.. ఎట్లా..?

**ప్రజావినికిడి,(షాద్‌నగర్):** నియోజకవర్గంలోని రాయికల్ గ్రామ పరిధిలో లీజు భూమి వివాదం తీవ్ర చర్చకు దారి తీసింది. ఫరూక్ నగర్ మండలం రాయికల్ శివారులో జాతీయ రహదారి పక్కన ఉన్న వ్యవసాయ భూమిలో రైతు అనుమతి లేకుండానే ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ ఘటన స్థానికంగా ఉద్రిక్తతకు దారి తీస్తోంది.

### లీజు ఒకటిడ వినియోగం మరొకటి?

రైతు సత్యనారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..తన భూమిని "ఆహారా రెస్టారెంట్" నిర్వహణ కోసం పదేళ్ల కాలానికి లీజుకు ఇచ్చారు. ఒప్పందం ప్రకారం కేవలం రెస్టారెంట్ కార్యకలాపాలే చేపట్టాల్సి ఉండగా, లీజుదారు అదనంగా ఈవీ చార్జింగ్ స్టేషన్‌ను మరో వ్యక్తికి సబ్‌లీజ్ ఇచ్చినట్లు ఆరోపిస్తున్నారు. ఇది ఒప్పందానికి విరుద్ధమని రైతు వాదిస్తున్నారు.

### అనుమతుల్లో గందరగోళం?

ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం విద్యుత్ శాఖకు సమర్పించిన పత్రాల్లో గందరగోళం ఉన్నట్లు తెలుస్తోంది.పట్టా పాస్‌బుక్ ఒకరి పేరుతో,ఆధార్ కార్డు మరొకరి పేరుతో,పాన్ కార్డు ఇంకొకరి పేరుతో, లీజ్ అగ్రిమెంట్ వేరొకరి పేరుతో ఉన్నట్లు సమాచారం.ఈ పరిస్థితుల్లో విద్యుత్ అనుమతులు ఎలా మంజూరయ్యాయన్నది ప్రధాన ప్రశ్నగా మారింది.

### రైతు లేని సమయంలోనే ఏర్పాటు?

తాను అక్కడ లేని సమయంలోనే విద్యుత్ శాఖ సిబ్బంది




ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి వెళ్లారని రైతు ఆరోపిస్తున్నారు.విషయం తెలిసిన వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేయాలని అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోయిందని వాపోయారు.

### సప్లై ఆన్ చేయాల్సిందే లైన్మెన్ కు ఏఈ ఆదేశం?

ట్రాన్స్ఫార్మర్ ఆన్ చేయడాన్ని రైతు అడ్డుకుంటున్నాడని లైన్‌మెన్ ద్వారా సమాచారం అందడంతో,ఏఈ షణ్ముఖ రెడ్డి ఎట్టి పరిస్థితుల్లోనూ ఆన్ చేయాలి అంటూ ఆదేశాలు ఇచ్చినట్లు రైతు చెబుతున్నారు. దీంతో అధికారుల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

న్యాయం కోరుతున్న రైతు నా భూమి..నా అనుమతి లేకుండా విద్యుత్ సదుపాయం ఎలా ఏర్పాటు చేస్తారు? అంటూ రైతు సత్యనారాయణ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. పైస్థాయి అధికారులు జోక్యం చేసుకుని పూర్తి స్థాయి విచారణ జరిపి న్యాయం చేయాలని మీడియా ద్వారా



SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF T G LIMITED

From
Divisional Engineer Elec,
Operation, TGSPDCL
Shadnagar.

To
Sri Vallu Sathyanarayana Reddy,
S/o Venkat Ram Reddy, H.No.2-10/1,
Raikal (V), Farooqnagar (M).

Lr. No: DEE/Op/SDNR/Comml/F.No./D.No: 2590 /2025-26, Dt: 19 .02.2026

Sir,

Sub:-Elecy-TGSPDCL – Shadnagar Division – Application received from Sri Vallu Sathyanarayana Reddy S/o Venkat Ram Reddy, R/o Raikal (V), Farooqnagar (M) – Information Submitted – Requested – Reg.

Ref:-1) Lr.No.AE/Op/Shadnagar Rural/F.No.RTI/D.No.715/2025-26, Date:17.02.2026.
2) Party RTI Representation Dated.13.02.2026.

* * * *

Vide reference cited above, it is to inform that an application had been received from M/s Vaaruni Charging Zone (Rep by Sri Vallu Sathyanarayana Reddy), Aahara kitchen, Sy.No.46, Raikal (V), Farooqnagar (M) vide Reg.No.NR515254488240 Dt.11.09.2025 under Cat-IX for EV Charging Station for a load of 60KW. The same had been inspected by AE/Op/Shadnagar Rural and estimate was prepared vide WBS No. E202570021102034 and was sanctioned by SE/Op/RJNR on 29.09.2025.

Further it is to inform that the Consumer had paid all the necessary charges and the service was released vide SC.No. 3130 01600 on 01.12.2025 as per the departmental procedure in vogue. The documents submitted at the time of registration are herewith enclosed.

This is for favor of information.

Yours faithfully,

Encl: Documents submitted in CSC.

Divisional Engineer Elec.,
Operation, T.G.S.P.D.C.L.
Shadnagar.

Copy to:
The Asst Engineer/Op/Shadnagar Rural.

విజ్ఞప్తి చేశారు.ఈ ఘటనతో లీజు ఒప్పందాలు, విద్యుత్ అనుమతుల మంజూరులో పారదర్శకతపై స్థానికులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి స్పష్టత ఇవ్వాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.దీనిపై ఏఈ వివరణ కోరెందుకు మీడియా ఫోన్ చేయగా స్పందించడం లేదు.దీనిపై ఉన్నత అధికారులు ఏ విధంగా చర్యలు చేపడతారో వేచి చూడాల్సిందే..

# తిరుమలలో పెరిగిన రద్దీ

### దర్శనానికి 18 నుంచి 20 గంటలు

### వేసవి రద్దీకి అనుగుణంగా టిటిడి ప్రణాళిక

**తిరుమల,ఫిబ్రవరి21:** తిరుమల శ్రీవారి దర్శనానికి శనివారం యాత్రికులు పోటెత్తారు. దీంతో స్వామి వారి సర్వదర్శనానికి ఏకంగా 18 నుంచి 20 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయి, క్యూలైన్లు బయట శిలాతోరణం వరకు విస్తరించాయి. కాగా శుక్రవారం ఒక్కరోజే 68,156 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 28,295 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.46 కోట్లుగా నమోదైంది. ఇదిలావుంటే త్వరలో ప్రారంభం కానున్న వేసవి సెలవులకు రానున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సమర్థవంతంగా చేపడుతున్నట్లు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. గత రెండు,మూడు సంవత్సరాల వేసవి డేటాను విశ్లేషించి, దర్శనాల సంఖ్య, వేచి ఉండే సమయం, తర్వాత రోజు దర్శనాలకు క్యూలైన్లలో వేచి ఉండే భక్తుల సంఖ్య వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు.భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అన్నప్రసాదం, తాగునీటి పంపిణీ, నడక దారి భక్తులకు మార్గమధ్యంలో షెడ్ల ఏర్పాటు, మాడ వీధులు తదితర ప్రాంతాల్లో కూల్ పెయింటింగ్, అవసరమైన చోట్ల షెడ్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే మజ్జిగ పంపిణీ పాయింట్ల సంఖ్యను పెంచి వేసవిలో భక్తుల దాహార్తిని తీర్చేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. వేసవి సెలవుల్లో కుటుంబాలతో కలిసి అధిక సంఖ్యలో



భక్తులు వచ్చే నేపథ్యంలో వసతి సదుపాయాలు, అన్నప్రసాదం నిర్వహణను మరింత సమర్థంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. నడకదారి భక్తులు, అధిక రద్దీ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను బలోపేతం చేసి మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. సామాన్య భక్తులు దర్శనం కోసం వేచి ఉండే సమయాన్ని తగ్గించి వీలైనంత త్వరగా దర్శనం కలిగేలా చర్యలు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అదనపు ఈవో తెలిపారు. ఈసారి ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా టెక్నాలజీ వినియోగాన్ని మరింత పెంచి, గంటల వారీగా ఇన్‌అవుట్ ఎ÷–లో, వేచి ఉండే సమయాన్ని ప్రతి నిమిషం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట తక్షణ నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. వివిధ కేటగిరీల దర్శనాలను డేటా ఆధారంగా హేతుబద్ధంగా కంపా÷–టం÷–మెంట్లు, క్యూ లైన్లలో భక్తులు వేగంగా దర్శనం పొందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.గత వేసవిలో జూన్ నెలలో సగటున రోజుకు 80 వేల నుంచి 82 వేల మందికి దర్శనం కల్పించామని, అలాగే 2026 జనవరిలో రోజుకు సగటున 74 వేల మందికి పైగా దర్శనం కల్పించినట్లు గుర్తు చేశారు. ఇది సమర్థవంతమైన టైమ్ మేనేజ్‌మెంట్, అన్ని విభాగాల సమన్వయంతో సాధ్యమైందని వివరించారు.వేసవిలో భక్తులకు వేగవంతమైన, సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా టీటీడీ అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తాయని అదనపు ఈవో ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ప్రధాని నివాసం కోసం మురికివాడల ఖాళీ

### ఇప్పటికే నోటీసులు ఇచ్చిన అధికారులు

### దాదాపు 700 కుటుంబాలకు ఈ నోటీసులు జారీ


**న్యూఢిల్లీ,ఫిబ్రవరి21:** దేశ రాజధాని న్యూఢిల్లీలో పరధాని నూతన నివాస నిర్మాణం.. దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో మురికి వాడల్లో నివాసముంటున్న కుటుంబాలపై పడింది. అక్కడి నుంచి ఖాళీ చేయాలని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ వారిని ఆదేశించింది. ఈ మేరకు వారికి నోటీసులు పంపింది. అక్కడి నుంచి ఖాళీ చేయకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చ రించింది. దాదాపు 700 కుటుంబాలకు ఈ



నోటీసులు అందాయని తెలుస్తున్నది. అయితే కచ్చితమైన గడువు తేదీని పేర్కొనకపోవడం, పునరావాసంపై ఎలాంటి స్పష్టతా లేకపోవడంతో అక్కడి స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రధాని నూతన నివాసం నిర్మాణం నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా ఈ నోటీసులు వచ్చినట్టు అంతా భావిస్తున్నారు. రేస్‌కోర్స్ రోడ్ వెంట ఉన్న భాయిరామ్ క్యాంప్, మస్జిద్ క్యాంప్, డిఐడి క్యాంప్ నివాసితులకు ఈ నోటీసులు అందినట్టు సమాచారం. నోటీసులో ఆ భూమిని ప్రభుత్వానికి చెందినదనీ, ఇకపై అక్కడ నివసించడం అనధికారికంగా పరిగణిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఆదేశాలను పాటించకపోతే చట్ట ప్రకారం అక్కడి నుంచి తొలగింపు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దీనిపై అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు.ఈ నోటీసుతో అక్కడి స్థానికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. చాలా మంది నిరుపేదల అక్కడ నివసిస్తూ సమీప ప్రాంతాల్లో ఉపాధి పొందుతున్నారు. ఖాళీ చేయాల్సిన గడువు, పునరావాసం, ప్రత్యామ్నాయాలపై ఎలాంటి స్పష్టతా ఇవ్వలేదని వారు అంటున్నారు. కాగా వారు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులను సంప్రదించి.. పునరావాసంపై స్పష్టత కోరే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాగా ఈ చర్యలు రాజధాని సెంట్రల్ జోన్ ప్రాంతంలోని ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునే విస్తృత ప్రణాళికలో భాగమని అధికారులు తెలిపారు.

# గుండెలు పిండే వికృత నేరకాండ

అమెరికా న్యాయశాఖ జనవరి 30న ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదల చేసిన నాటి నుంచి ఆ దేశంలోనూ యూరప్‌లోనూ తీవ్ర అలజడి చెలరేగింది. 30 లక్షల ఇ-మెయిల్ సంభాషణలు, లక్షకు పైగా ఫొటోలు, వేయికి పైగా వీడియో క్లిప్పింగులతో కూడిన ఈ పత్రాల విడుదలతో ఘోరమైన నేరస్త చర్యలు బయటపడ్డాయి. అయితే ఈ ఘోరాల పర్వం మొత్తం ఎప్‌స్టీన్ పాత్ర చుట్టూనే తిప్పుతూ తనే లక్ష్యంగా చర్చ సాగుతున్నది. అయితే ఎప్‌స్టీన్ అమానుష దురంతాలు అతనేదో వంటరి వ్యక్తిగా చేసినవి కాదని సుస్పష్టమవుతూనే వుంది. ఒక వ్యవస్థీకృ త వాతా వరణంలోనే ఇవన్నీ జరిగాయి. ఈ తప్పులు దశాబ్దాల పాటు సాగుతూ వచ్చాయి. మొదట్లో 2008లో వ్యక్తిగత స్థాయి లో చేస్తూ వచ్చిన ఆరోపణలు ఉన్నత స్థాయిలో వారి నేరస్థ చర్యలపై దర్యాప్తుగా మారింది. తర్వాత ఆయన్ను అరెస్టు చేయడ ం, 2019లో ఎప్‌స్టీన్ ఆత్మహత్య చేసుకున్నట్టు చెబుతున్నారు.1980లు, 90లలో అతను స్త్రీలనూ బాలికలనూ రిక్రూట్ చేసుకోవడం మొదలు పెట్టాడు.




ఎప్‌స్టీన్ తన చెల్లెళ్ల ఫొటోలు దొంగిలించి, ఆ విషయాన్ని బయటపెడితే చంపుతానని బెదిరించినట్టు ఒక నటి ఎఫ్‌బిఐ గూఢచారి సంస్థకు చెప్పారు. 1998లో అతను వర్జిన్ దీవులలో లిటిల్ సెయింట్ జేమ్స్ దీవ్ని కొనుగోలు చేశాడు. ఎప్‌స్టీన్ సెక్స్ దురంతాలలో ఇదే కేంద్ర బిందువుగా తయారైంది. అతనికి మసాజ్ సేవకురాలిగా మారనున్న మహిళ 2000 సంవత్సరంలోనే తాను సెక్స్ బానిసగా వున్నానని ప్రకటించింది.**తప్పించిన తొలి విచారణ** పద్నాలుగేళ్ల బాలికపై లైంగికదాడి జరిగిందన్న కథనాలు వచ్చాక 2005 మార్చిలో పామ్ బీచ్‌లో దర్యాప్తు ప్రారంభమైంది. వ్యభిచారాన్ని నడిపిస్తున్నారన్న అధికారిక ఆరోపణతో ఎప్‌స్టీన్‌ను 2006 జులైలో అరెస్టు చేశారు. ఒక మైనర్ బాలికను వ్యభిచారం చేయవలసిందిగా అడిగినట్టు అతను ఫ్లోరిడా కోర్టులో నేరం అంగీకరించాడు. తర్వాత ఎప్‌స్టీన్ 'ప్రేమ పూర్వక' అభ్యర్థన తర్వాత అమెరికా ప్రభుత్వ న్యాయవాది అలెగ్జాండర్ అకోస్టా ఆమోదిం చడంతో ప్రభుత్వ ఆరోపణలు తప్పించుకుని 18 నెలల శిక్షతో బయటపడ్డాడు. 2011లో వర్జీనియా గుఫ్రే (అంతకు ముందు పేరు వర్జీనియా రాబర్ట్స్) బహిరంగంగా బయటికొచ్చి ప్రిన్స్ ఆంద్రూతో వ్యభిచారం కోసం తనను పంపి నట్టు బయటపెట్టింది. 2018 నవంబర్‌లో మియామి హెరాల్డ్ ప్రచురించిన సిరీస్‌లో 2008 నాటి అభ్యర్థన వివ రాలు వెల్లడైనాయి. దాంతో ప్రజల దృష్టి, చట్టాల దృష్టి కూడా కేంద్రీకృతమైంది. 2019 జులై ఆరున ఎప్‌స్టీన్ న్యూ యార్క్‌లో అరెస్టయ్యాడు. మైనర్లను వినియోగించి, జాతీయ మానవ అక్రమ రవాణా చట్టం కింద నేరాలు, కుట్రలకు పాల్పడినట్టు కేసు వేశారు. 2019 ఆగస్టు 10న జైలులో అనుమానాస్పద పరిస్థితుల్లో ఉరితాడుకు వేలాడుతూ కనిపించాడు. దాన్ని ఆత్మహత్యగా నిర్ధారించారు.

# అల్లు అర్జున్ ప్రైవేట్ పార్టీలో రామ్ చరణ్-ఉపాసన



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ – మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ చాలా నెలల తర్వాత ఒకే ఫ్రేమ్‌లో మెరిశారు. అల్లు శిరీష్ ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ లో భాగంగా బన్నీ ఏర్పాటు చేసిన ప్రైవేట్ పార్టీలో రామ్ చరణ్ ఉపాసన దంపతులు సందడి చేశారు. కాబోయే వధూవరులు అల్లు శిరీష్ – నయనికలతో బన్నీ – చెర్రీ కలిసి దిగిన ఓ పిక్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ 'మెగా – అల్లు' కలయిక అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.అల్లువారబ్బాయి శిరీష్ మరికొన్ని రోజుల్లో ఓ ఇంటివాడు కాబోతున్న సంగతి తెలిసిందే. ప్రేయసి నయనికతో ఏడడుగులు వేయబోతున్నాడు. ఇప్పటికే అల్లు ఫ్యామిలీలో పెళ్లి సందడి మొదలైపోయింది. ఇటీవల అల్లు సోదరులు దుబాయ్ లో గ్రాండ్ గా పార్టీ నిర్వహించారు. హైదరాబాద్ లోని అల్లు వారి నివాసంలో పసుపు దంచే కార్యక్రమంతో పెళ్లి పనులు మొదలుపెట్టారు. తమ్ముడు వివాహం సందర్భంగా అల్లు అర్జున్ తాజాగా ఓ ప్రైవేట్ పార్టీ ఏర్పాటు చేయగా.. దానికి రామ్ చరణ్ హాజరవ్వడం అందరి దృష్టిని ఆకర్షించింది. మరికొన్ని రోజుల్లో అల్లు శిరీష్ పెళ్లి పీటలు ఎక్కబోతున్న నేపథ్యంలో, అల్లు అర్జున్ తన ఫామ్ హౌస్ లో శుక్రవారం రాత్రి గ్రాండ్ ప్రీవెడ్డింగ్ పార్టీ నిర్వహించారు. కుటుంబ సభ్యులు, ఇండస్ట్రీలోని అత్యంత సన్నిహితులు ఈ పార్టీకి అటెండ్ అయ్యారని తెలుస్తోంది. ఈ వేడుకకు రామ్ చరణ్ తన భార్య ఉపాసనతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్, రామ్ చరణ్ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకోవడమే కాకుండా, కలిసి ఫోటోలకు పోజులిచ్చారు. కాబోయే వధూవరులు అల్లు శిరీష్ – నయనికలతో అల్లు అర్జున్ – స్నేహా రెడ్డి, రామ్ చరణ్ – ఉపాసన దంపతులు కలిసి ఫోటో దిగారు. ఈ పిక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో అల్లు – మెగా ఫ్యామిలీ మెంబెర్స్ బ్లాక్ డ్రెస్సుల్లో మెరిశారు. దీక్షలో ఉన్న చరణ్.. చెప్పులు లేకుండా సింపుల్ గా నిలబడి ఉన్నారు. మిగతా వారు మాత్రం మోడరన్ డ్రెస్సుల్లో కనిపిస్తున్నారు. ఈ ఫోటో నెట్టింట సందడి చేస్తోంది. చాలా కాలం తర్వాత బన్నీ – చెర్రీ ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. తెలుగు చిత్ర పరిశ్రమలో 'మెగా' ఉ 'అల్లు' కుటుంబాలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. గత కొంతకాలంగా ఈ రెండు కుటుంబాల మధ్య దూరం పెరిగిందని, ముఖ్యంగా రామ్ చరణ్ – అల్లు అర్జున్ మధ్య కోల్డ్ వార్ నడుస్తోందని సోషల్ మీడియాలో రకరకాల ప్రచారాలు సాగుతున్నాయి. అయితే సందర్భం వచ్చినప్పుడల్లా ఇరు వర్గాలు ఆ పుకార్లకు ఫుల్ స్టాప్ పెడుతూ వస్తున్నారు. అల్లు శిరీష్ ఎంగేజ్మెంట్ కి మెగా ఫ్యామిలీ మొత్తం హాజరైంది. ఇటీవల చరణ్ – ఉపాసన దంపతులకు కవలలు పుడితే, వారికి బన్నీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పుడు బన్నీ ఏర్పాటు చేసిన పార్టీలో చెర్రీ – ఉపాసనలు సందడి చేశారు.



# స్టార్ హీరోహీరోయిన్లకు మించిన క్రేజ్

ప్రస్తుతం తెలుగు బుల్లితెరపై దూసుకుపోతున్న సీరియల్ గుండె నిండా గుడిగంటలు. అత్యధిక టీఆర్పీ రేటింగ్ తో ఈ సీరియల్ రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సాధారణ మధ్య తరగతి కుటుంబ కథతో సాగుతున్న ఈ సీరియల్ ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుంది. అందుకే ఈ సీరియల్ కు రోజు రోజుకీ విపరీతమైన రెస్పాన్స్ వస్తుంది. ఇక ఇందులో ప్రధాన పాత్రలు బాలు, మీనా జోడికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉందంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా మీనా గురించి చెప్పుకుంటే.. అందంతోపాటు పద్దతిగా చీరకట్టులో కనిపిస్తూ అద్భుతమైన నటనతో కట్టిపడేస్తుంది. మీనా అసలు పేరు అమూల్య గౌడ. కన్నడ సినీరంగానికి చెందిన ఈ ముద్దుగుమ్మకు తెలుగులో ఫాలోయింగ్ ఎక్కువే. సీరియల్లో పద్దతిగా కనిపించే అమూల్య.. సోషల్ మీడియాలో మాత్రం గ్లామరస్ ఫోటోలతో రచ్చ చేస్తుంది. నెట్టింట ఈ అమ్మడు చేసే అరాచకం గురించి చెప్పక్కర్లేదు. మైసూర్ కు చెందిన అమూల్య గౌడ.. దాదాపు పదేళ్ల క్రితం సినీప్రయాణం స్టార్ట్ చేసింది. కన్నడ సీరియల్ స్వాతి ముత్తుతో నటిగా తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత కోమలి సీరియల్ ద్వారా ఫేమ్ సంపాదించుకుంది. కన్నడలో పలు సీరియల్స్ చేసిన ఈ అమ్మడు.. కార్తీక దీపం సీరియల్లో శౌర్య పాత్రతో తెలుగు అడియన్స్ ముందుకు వచ్చింది. ఇందులో రౌడీ బేబీగా మరింత పాపులర్ అయ్యింది.ఆ తర్వాత గుండె నిండా గుడిగంటలు సీరియల్లో మీనా పాత్రతో మరింత పాపులర్ అయ్యింది. ఈ సీరియల్ ఆమె కెరీర్ టర్నింగ్ పాయింట్ అయ్యింది. ప్రస్తుతం ఈ సీరియల్ జయవంతంగా దూసుకుపోతుంది. ఇక ఇప్పుడు ఆమె సోషల్ మీడియాలో గ్లామర్ లుక్స్ తో హీటెక్కిస్తుంది. ఇదిలా ఉంటే.. అమూల్య గౌడ ఒక్క ఎపిసోడ్ కోసం రూ.30 నుంచి రూ.35 వేలు తీసుకుంటుందట.



# పవర్‌ఫుల్ లాయర్‌గా తాప్సీ పన్ను

ఒకప్పుడు తన అందాలతో తెలుగు ప్రేక్షకులను అలరించారు ఉత్తరాది భామ తాప్సీ పన్ను. కానీ అందరు హీరోయిన్ల మాదిరిగానే ఆమెకు బాలీవుడ్‌పై మోజు పుట్టి అక్కడే సెటిలైపోయింది. ఒకటి రెండు హిట్లు తప్పించి హిందీ చిత్ర పరిశ్రమలో తాప్సీ కెరీర్‌లో పెద్దగా మెరుపులు లేవు. కానీ ఏదో కిందా మీదా పడుతూ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు తాప్సీ. దోబారా, తడ్కా, బ్లర్, ధక్ ధక్, డూంకీ, ఖేల్ ఖేల్ మై తదితర సినిమాలలో ఆమె నటించారు. తాజాగా తాప్సీ పన్ను లీడ్ రోల్‌లో నటించిన చిత్రం అస్సీ. మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాల బ్యాక్‌డ్రాప్‌లో యదార్థ ఘటనల తెరకెక్కిన లేడీ ఓరియెంటెడ్ మూవీ అస్సీ. కోర్ట్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో తాప్సీ పన్ను పవర్‌ఫుల్ లాయర్‌గా నటించారు. ఫిబ్రవరి 20వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. టీ సిరీస్ ఫిల్మ్స్, బెనారస్ మీడియా వర్క్స్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కృషన్ కుమార్, అనుభవ్ సిన్హాలు సంయుక్తంగా అస్సీ మూవీని నిర్మించగా.. అనుభవ్ సిన్హా దర్శకత్వం వహించారు. తాప్సీతో పాటు కని కుస్రుతి, రేవతి, మనోజ్ పహ్వా, కుముద్ మిశ్రా, మహమ్మద్ జీషన్ ఆయూబ్, సత్యజిత్ శర్మ, విపుల్ గుప్తా తదితరులు కీలకపాత్రలు పోషించారు. సీతా పహ్వా, సుప్రీయ పాఠక్, నసీరుద్దీన్ షాలు గెస్ట్ రోల్‌లో అలరించారు. ఈవారం ముల్లిగన్ ఈ సినిమాకు సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా.. అమర్జిత్ సింగ్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించారు. రంజిత్ బరత్ సంగీత దర్శకత్వం వహించారు. నటీనటులు, సాంకేతిక నిపుణుల పారితోషం, ప్రొడక్షన్ కాస్ట్, ప్రమోషనల్ కార్యక్రమాలతో కలిపి అస్సీ మూవీకి 40 కోట్ల రూపాయల బడ్జెట్ అయ్యింది. టీజర్, ట్రైలర్ తదితర ప్రమోషనల్ కార్యక్రమాలతో అస్సీ మూవీకి ఓ మాదిరిగా థియేట్రికల్, నాన్ థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా లాభాల్లోకి రావాలంటే బాక్సాఫీస్ వద్ద 80 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టాల్సి ఉందని ట్రేడ్ పండితులు వాల్యూ నిర్దేశించారు.

..................

# ఫంకీ క్లోజింగ్ కలెక్షన్లు...

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యలు నిర్మించిన చిత్రం ఫంకీ. విశ్వక్‌సేన్, కాయదు లోహర్‌లు జంటగా నటించగా.. జాతిరత్నాలు ఫేమ్ అనుదీప్ కేవీ దర్శకత్వం వహించారు. వీకే నరేష్, వీటీవీ గణేష్, సంపత్ రాజ్, ఈశ్వరి రావు, రఘుబాబు, మురళీధర్ గౌడ్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ డైరెక్షన్ చేశారు.. నవీన్ నూలి ఎడిటర్‌గా, సురేష్ సారంగం సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించారు. వాలంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 13వ తేదీన ఫంకీ మూవీ వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఫంకీ బడ్జెట్ ఎంత? ప్రీ రిలీజ్ బిజినెస్ ఎంత? బ్రేక్‌ఈవెన్ టార్గెట్ ఎంత? విశ్వక్‌సేన్ మూవీకి క్లోజింగ్ కలెక్షన్స్ ఎంత? ఫంకీకి లాభమెంత? నష్టమెంత? అనేది



పరిశీలిస్తే...నటీనటులు, సాంకేతిక నిపుణుల రెమ్యునరేషన్, ప్రొడక్షన్ కాస్ట్, ప్రమోషనల్ ఖర్చులు కలిపి ఫంకీ సినిమాకు దాదాపు 25 కోట్ల రూపాయల బట్జెట్ అయ్యింది. ఇక ఈ మూవీ ప్రీ రిలీజ్ బిజినెస్ విషయాన్ని పరిశీలిస్తే.. నైజాం థియేట్రికల్ రైట్స్ 4 కోట్ల రూపాయలు, సీడెడ్ థియేట్రికల్ రైట్స్ 1.25 కోట్ల రూపాయలు, ఆంధ్రా థియేట్రికల్ రైట్స్ 5 కోట్ల రూపాయలు చొప్పున తెలుగు రాష్ట్రాల్లో 10.25 కోట్ల రూపాయల బిజినెస్ చేసింది ఫంకీ. కర్ణాటక ం రెస్టాఫ్ ఇండియా థియేట్రికల్ రైట్స్ 75 లక్షల రూపాయలు, ఓవర్సీస్ థియేట్రికల్ రైట్స్‌ను మోక్షా మూవీస్ 2 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. దాంతో వరల్డ్ వైడ్‌గా ఫంకీ మూవీ ప్రీ రిలీజ్ బిజినెస్ 13 కోట్ల రూపాయల మేర చేసింది. విశ్వక్‌సేన్ మూవీ లాభాల్లోకి రావాలంటే బాక్సాఫీస్ వద్ద 14 కోట్ల రూపాయల షేర్, 28 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టాల్సి ఉందని ట్రేడ్ పండితులు వాల్యూ నిర్దేశించారు.

# రూమర్లపై కౌంటర్ ఇచ్చిన మీనా

తనపై వస్తున్న అనవసర రూమర్లకు ఈసారి గట్టిగానే కౌంటర్ ఇచ్చారు సీనియర్ హీరోయిన్ మీనా. చాలా కాలం పాటు దక్షిణ భారత సినీ పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలుగొందిన మీనా, తాజాగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు కథనాలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉండే మీనా, ఈసారి మాత్రం తన సహనాన్ని పరీక్షిస్తున్నారని స్పష్టంగా చెప్పుకొచ్చారు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించి, ఆపై హీరోయిన్‌గా స్టార్ స్టేటస్ అందుకున్న మీనా. సీతారామయ్య గారి మనవరాలు, చంటి, అబ్బాయిగారు, అల్లరి అల్లుడు, ముత్తు వంటి చిత్రాలతో ప్రేక్షకుల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించారు. ఇప్పటికీ క్యారెక్టర్ రోల్స్, కీలక పాత్రలతో తన సెకండ్ ఇన్నింగ్స్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు.అయితే ఇటీవల మీనా రెండో పెళ్లి చేసుకోబోతున్నారంటూ వస్తున్న కథనాలు ఆమెను తీవ్రంగా కలచివేశాయట. వ్యక్తిగత జీవితంలో ఇప్పటికే పెద్ద విషాదాన్ని ఎదుర్కొన్న మీనా, మళ్లీ ఇలాంటి అసత్య ప్రచారాలు తనను మానసికంగా బాధిస్తున్నాయని తెలిపారు. "నిజం ఏంటో తెలుసుకోకుండా, మీ ఇష్టం వచ్చినట్లు కథలు అల్లడం ఎంతవరకు కరెక్ట్ ?" అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఒక ఒంటరి మహిళనని, అంతేకాదు ఒక కుమార్తె తల్లినని గుర్తుచేశారు. ఈ వార్తలు తన కూతురు చూసినప్పుడు ఆమె మనసుపై ఎలాంటి ప్రభావం పడుతుందో ఆలోచించాలంటూ మీడియా, సోషల్ మీడియాను కోరారు.ఇలాంటి రూమర్లకు స్పందించి తన సమయం, ఆరోగ్యం, ఎనర్జీని వృథా చేసుకోవాలని తనకు లేదని, పాజిటివ్‌గా జీవించడమే తన లక్ష్యమని మీనా స్పష్టం చేశారు. '




# విష్ణు విన్యాసానికి లైన్ క్లియర్..

శ్రీవిష్ణు నటించిన 'మృత్యుంజయ్', 'విష్ణు విన్యాసం' చిత్రాలు ఒకే రోజు వ్యవధిలో విడుదల కానుండటంతో ట్రేడ్ వర్గాల్లో టెన్షన్ నెలకొన్న సంగతి తెలిసిందే. అయితే ఈ క్లాష్‌ను నివారించడానికి మేకర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మృత్యుంజయ్ చిత్రాన్ని వాయిదా వేశారు. కొత్త విడుదల తేదీని ప్రకటించారు. మరోవైపు విష్ణు విన్యాసం సినిమాను ఒక రోజు ముందుగా రిలీజ్ చేస్తున్నారు. దీనివల్ల శ్రీవిష్ణు ఒక సినిమా ప్రమోషన్స్ ముగించుకుని, మరో సినిమా ప్రచారానికి సమయం కేటాయించే అవకాశం లభించింది. శ్రీవిష్ణు హీరోగా నటించిన రెండు సినిమాలు ఒకే సమయంలో, ఒక్క రోజు గ్యాప్ లో విడుదలకు సిద్ధమైన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 27న మృత్యుంజయ్.. 28న విష్ణు విన్యాసం మూవీని రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అఫిషియల్ గా అనౌన్స్ చేశారు. ఇలా ఒకే హీరోకి చెందిన రెండు చిత్రాలు ఒకేసారి థియేటర్లలోకి రావడం అనేది చాలా అరుదుగా జరుగుతుంది. అందుకే గత కొన్ని రోజులుగా 'శ్రీవిష్ణు ఉం శ్రీవిష్ణు' అంటూ పెద్ద ఎత్తున చర్చలు జరిగాయి. అయితే ఇలాంటి సంకట పరిస్థితి నుంచి శ్రీవిష్ణు బయటపడ్డారు. గతంలో నందమూరి బాలకృష్ణ నటించిన బంగారు బుల్లోడు, నిప్పురవ్వ సినిమాలు ఒకే రోజు రిలీజ్ అవ్వగా.. వాటిల్లో ఒకటి హిట్టవ్వగా, మరొకటి ఫ్లాప్ అయింది. ఆ తర్వాత నాని నటించిన ఎవడే సుబ్రమణ్యం, జెండాపై కపిరాజు చిత్రాలను ఒకే రోజు విడుదల చేశారు. అందులో ఒకటి మాత్రమే సక్సెస్ సాధించింది. దీంతో మృత్యుంజయ్ ఉ విష్ణు విన్యాసం సినిమాల మధ్య పోటీ ఏర్పడుతుందని తెలియడంతో, రెండింటిలో ఏది ప్రేక్షకాదరణ దక్కించుకుంటుందో అని ట్రేడ్ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613